జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

సంపుటి 4 సంచిక 220 | హైదరాబాద్, మే 30 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

## వ్యవసాయశాఖపై సీఎం కేసీఆర్ సమీక్ష



**హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి :** వ్యవసాయశాఖపై సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తున్నారు. వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌తోపాటు వ్యవసాయశాఖ, ఆర్థికశాఖ అధికారులు సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. రానున్న వానాకాలంలో రాష్ట్రంలో పంటల సాగు, విత్తనాలు, ఎరువుల లభ్యత తదితర అంశాలపై సీఎం కేసీఆర్ అధికారులతో సమీక్షిస్తున్నారు. వానాకాలం రైతుబంధు నిధులపైనా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## ఉప్పర్‌పల్లి ర్యాంప్‌లను ప్రారంభించిన మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి :** నగరంలోని పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై రెండు ర్యాంపులు అందుబాటులోకి వచ్చాయి. సీఎస్ సోమేశ్‌కుమార్‌తో కలిసి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఉప్పర్‌పల్లిలో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ ర్యాంప్‌లను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్సీలు మహేందర్‌రెడ్డి, యెగ్గె మల్లేశం, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రూ. 22 కోట్లతో అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 164 దగ్గర ర్యాంపుల నిర్మాణం జరిగింది. ఈ ర్యాంపుల అందుబాటుతో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హైటెక్ సిటీ వైపు వెళ్లే ప్రయాణికులు ఉప్పర్‌పల్లి వద్ద దిగి టోలీచౌకి, ఐటీ కారిడార్, ఇతర ప్రాంతాలకు చేరుకోవచ్చు. అదేవిధంగా ఉప్పర్‌పల్లి వద్ద రెండవ ర్యాంప్‌ను ఉపయోగించి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా ఆర్‌జీఐఏకు చేరుకోవచ్చు. ఈ ర్యాంపుల అందుబాటుతో రాజేంద్రనగర్, ఉప్పర్‌పల్లి, బుద్వేల్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ తగ్గనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

## కరోనాతో 80 మంది విద్యుత్ ఉద్యోగులు మృతి

**హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి :** కరోనా సెకండ్ వేవ్‌లో కొవిడ్-19 కారణంగా 80 మంది విద్యుత్ ఉద్యోగులు మృతిచెందారు. 3 వేల మంది ఉద్యోగులు కరోనా పాజిటివ్ బారిన పడినట్లు టీఎస్ ట్రాన్స్‌కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డి. ప్రభాకర్ రావు శనివారం తెలిపారు. విద్యుత్ సిబ్బందికి వ్యాక్సినేషన్ ఇచ్చే విషయం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విద్యుత్ సిబ్బందికి వ్యాక్సినేషన్ అందజేయనున్నట్లు చెప్పారు. నిమ్స్ ఆస్పత్రికి 10 వెంటిలేటర్ల కొనుగోలు నిమిత్తం రూ.70 లక్షల విలువ గల చెక్కును అందజేశారు.

### కోవిడ్ కారణంగా అనాథలైన పిల్లలకు..

# 18 ఏళ్లు నిండిన వారందరికీ 10లక్షలు కార్పస్ ఫండ్

### ప్రకటించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** కరోనాతో తలిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారుల విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ అండగా నిలిచారు. అనాథలైన చిన్నారులను దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. కోవిడ్ కారణంగా అనాథలైన పిల్లల విషయంలో ఏం చేద్దామన్న విషయంపై ప్రధాని మోదీ శనివారం అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ 10 లక్షల రూపాయల కార్పస్ ఫండ్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ నిధులను పీఎం కేర్‌ఫండ్ నుంచి ఇవ్వనున్నారు. ఉన్నత విద్యా కాలంలో వారి అవసరాలను తీర్చడానికి నెలవారీ స్టైఫండ్‌ను ఈ కార్పస్ ఫండ్ నుంచి కేటాయించనున్నారు. వారికి 23 ఏళ్లు వచ్చే సరికి వ్యక్తిగత, కెరీర్ అవసరాల నిమిత్తం ఆ కార్పస్ ఫండ్ మొత్తాన్ని ఒకేసారి ఇవ్వాలని మోదీ నిర్ణయించారు. అంతేకాకుండా వారందరికీ ఉచితంగా విద్యనందించాలని కేంద్రం నిర్ణయించింది. "పిల్లలే దేశానికి పెద్ద ఆస్తి. వారే భవిష్యత్తు. వారి కోసం ఎంతైనా చేస్తాం. వారందర్నీ కాపాడుకుంటాం. అది మా బాధ్యత కూడా. వారి ఉజ్వల భవిష్యత్తు కోసమే ఈ పథకం" అని మోదీ వివరించారు.

## భారత్-పాక్ కాల్పుల విరమణ సుదీర్ఘ ప్రయాణానికి తొలి అడుగు : ఆర్మీ చీఫ్

**న్యూఢిల్లీ , ప్రజాపాలన ప్రతినిధి :** భారత్-పాక్ మధ్య నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంబడి మూడు నెలల నుంచి అమలవుతున్న కాల్పుల విరమణ వల్ల ప్రశాంతత, భద్రత ఏర్పడుతున్నాయనే భావన కలిగిందని భారత సైన్యం చీఫ్ జనరల్ ఎంఎం నరవణే చెప్పారు. భారత్-పాక్ సైన్యాల కాల్పుల విరమణ ఇరు దేశాల మధ్య సాధారణ సంబంధాలు ఏర్పడటానికి అవసరమైన సుదీర్ఘ ప్రయాణంలో తొలి అడుగు అని పేర్కొన్నారు. జనరల్ నరవణే ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, జమ్మూ-కశ్మీరులోని నియంత్రణ రేఖ వెంబడి మూడు నెలల నుంచి అమలవుతున్న కాల్పుల విరమణ వల్ల శాంతి, రక్షణ ఉన్నాయనే భావం కలిగిందని చెప్పారు. ఇది ఇరు దేశాల మధ్య సాధారణ పరిస్థితులు ఏర్పడటానికి అవసరమైన సుదీర్ఘ ప్రయాణంలో తొలి అడుగు అని పేర్కొన్నారు. కాల్పుల విరమణ అంటే ఉగ్రవాదంపై పోరాటాన్ని భారత దేశం ఆపేసినట్లు కాదని చెప్పారు. ఎల్‌ఓసీ వెంబడి ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పాకిస్థాన్ సైన్యం నిర్మూలించినట్లు భావించ కూడదని స్పష్టం చేశారు. మంచి ఇరుగు పొరుగు సంబంధాలను వృద్ధి చేసుకోవాలనే ఉద్దేశం తనకు



ఉందని పాకిస్థాన్ భారత దేశానికి హామీ ఇవ్వాలని తెలిపారు. ఇది జరగాలంటే జమ్మూ-కశ్మీరులో ఉగ్రవాద దాడులు, చొరబాటు యత్నాల తగ్గుదలలో నిలకడ ఉండాలన్నారు. కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడటం వల్ల కచ్చితంగా శాంతి, భద్రతల గురించి ఈ ప్రాంతంలో సద్భావం ఏర్పడిందన్నారు. సుదీర్ఘ కాలం ఘర్షణల తర్వాత శాంతి నెలకొనే అవకాశాలు బలోపేతమయ్యాయని చెప్పారు.

## బైడెన్ బడ్జెట్.. ఆరు ట్రిలియన్ల డాలర్లు

**వాషింగ్టన్:** 2022 వార్షిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపాదించారు. ఆరు ట్రిలియన్ డాలర్లతో ఆయన బడ్జెట్‌ను రూపొందించారు. సంపన్న అమెరికన్లపై భారీ స్థాయిలో పన్నులు వసూల్ చేయనున్నారు. కార్పొరేట్ పన్నును 28 శాతానికి పెంచనున్నారు. దండిగా సంపాదిస్తున్న అమెరికన్లపై 39.6 శాతం ఆదాయపన్ను వసూల్ చేయనున్నారు. ప్రతిపాదిత బడ్జెట్‌లో పలు రకాల సామాజిక పథకాలను కూడా చేర్చారు. వాతావరణమార్పులకు సంబంధించిన ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌ను కూడా పెంచారు. అయితే ఈ ప్రతిపాదిత బడ్జెట్ అమెరికా ఉభయసభలు ఆమోదం పొందాల్సి ఉంటుంది. కానీ రిపబ్లికన్ సేనేటర్ లిండ్సే గ్రహమ్ ఆ బడ్జెట్‌ను వ్యతిరేకించారు. బడ్జెట్ ప్రతిపాదన మరీ పిచ్చి లెక్కగా ఉన్నట్లు ఆయన ఆరోపించారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్




పాలన సమయంలో కూడా లోటు బడ్జెట్ ఉండేది. ట్రంప్ చివరి ప్రతిపాదిత బడ్జెట్ 4.8 ట్రిలియన్ల డాలర్లుగా ఉంది.

అయితే పెంట గాన్‌తో పాటు ఇతర ప్రభుత్వ శాఖలకు బైడెన్ సుమారు 1.5 ట్రిలియన్ డాలర్లు కేటాయించారు. ఉద్యోగ కల్పన కోసం 2.3 ట్రిలియన్ డాలర్లు, ఫ్యామిలీ ప్లాన్ కోసం 1.8 ట్రిలియన్ డాలర్లు కేటాయించారు. తాను ప్రతిపాదించిన బడ్జెట్ నేరుగా అమెరికా ప్రజల్లో పెట్టుబడిగా వెళ్తోందని, దీంతో మన దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, మన వార్షికి సామర్థ్యం కూడా పెరుగుతుందని బైడెన్ అన్నారు.

## ఫిర్యాదులు లేవు - పరిష్కారాలు లేవు

- గ్రామీణ పాలనలో కనుమరుగైన స్పెషలాఫీసర్ల పాత్ర
- అవినీతి మరకలు అంటించుకుంటున్న ఉన్నతాధికారులు, అయోమయంలో జిల్లా ప్రజలు

**వెంకటస్వామి కామెర**

**మంచిర్యాల జిల్లా, మే 29, ప్రజాపాలన ప్రతినిధి :** అవినీతికి పాల్పడితే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా...? అని ప్రజలు, ప్రజాప్రతినిధులు తరచుగా అధికారులను హెచ్చరిస్తారు. మరి ఆ జిల్లా కలెక్టర్ పైన అవినీతి ఫిర్యాదు వస్తే పరిస్థితి ఏంటి...? సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయకున్నా. ఇంకుడు గుంతల డబ్బులు రానప్పుడు, పెన్షన్లు సకాలంలో అందించకున్నా ,కొత్తగా పించన్లు నమోదు కాకున్నా , పేదలకు డబ్బులు కాజేసిన ఇంకా అనేక సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేస్తారు. మరి ఈ అధికారే అందుబాటులో లేకపోతే ఎవరికి చెప్పుకుంటారు. బెల్లం పెల్లి కి సంబంధించిన స్పెషల్ ఆఫీసర్ ఇంతవరకూ ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయలేదని అక్కడి ప్రజలు పేర్కొన్నారు. గత



సంవత్సర కాలంగా గ్రామీణ పాలనలో స్పెషలాఫీసర్ పాత్ర కనుమరుగై పోయిం ది. దీంతో ఎవరికి ఫిర్యాదు చేయాలి అసలు ఎవరితో చెప్పుకోవాలి అని ప్రజలు సతమతమవుతున్నారు.

### అందుబాటులో లేని అధికారులు

మారుమూల గ్రామాల ప్రజలు తమ సమస్యలు చెప్పుకునెందుకు ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి పిర్యాదు లు స్వీకరించి పరిష్కరించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత దగ్గర చేయడం కోసం మండల స్థాయిలో తాసిల్దార్ కార్యాలయం కేంద్రంగా జిల్లాస్థాయి అధికారులను స్పెషల్ ఆఫీసర్ గా నియమించి ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదుల్లో దాదాపు క్షేత్ర స్థాయిలో పరిష్కారానికి కృషి చేశారు. ఐతే కరోనా మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో ఈ స్పెషల్ ఆఫీసర్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా అయిపోయింది. అదికారులు కానరావడం లేదు. దీంతో స్పెషల్ ఆఫీసర్ పాత్ర కనుమరుగైపోయింది అని చెప్పుకోవచ్చు.

### అందని బిల్లులు - ఆగిన సంక్షేమం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు చాలావరకు నిలిచిపోయాయి. చేసిన పనులకు బిల్లులు అందవలసి ఉంది. ఉపాధిహామీ కూలీల డబ్బులు నెల రోజులు గడిచినా అందని పరిస్థితి. కొత్తగా పింఛన్లను మంజూరు ఆగిపోయాయి. ధరణిలో (మిగతా 2లో...)

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే, మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ఫిర్యాదులు లేవు - పరిష్కారాలు లేవు

(మొదటిపేజీ తరువాయి)

పలు సమస్యలు తలెత్తడంతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మిషన్ భగీరథ త్రాగునీటి పథకం అసంపూర్తిగా ఆగిపోయింది. త్రాగు నీరు అందని గ్రామాల ఇంకా చాలా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో తాగునీటి సప్లై ఉన్నప్పటికీ వాటిని తాగడానికి ప్రజలు జంకుతున్నారు . ఆ ప్రాంత ప్రజలకు వారికి అవగాహన కల్పించాలి. వరిదాన్యం కొనుగోళ్ళలో అవినీతి చోటుచేసుకుంది. తూకం చేసె 40 కిలోల బస్తా లో కిలో తరుగు తీస్తున్నారు. దీంతో క్వింటాలుకు మూడు కిలోల వరి దాన్యం రైతులు నష్టపోతున్నారని రైతు సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇంకా అనేక సమస్యలు అధికారులు పరిస్కరించవలసి ఉంది. ఐతే అధికారులు అందుబాటులో లేకపోవడం ఆందోళన ఆందోళన కలిగిస్తోంది.

**నిధుల దుర్వినియోగంపై ధర్మాసనం ఆగ్రహం**

మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి నిధుల దుర్వినియోగంపై గతంలో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మంచిర్యాల కలెక్టర్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు హైకోర్ట్ నోటీసులు సైతం జారీ చేసింది. బెల్లంపల్లి నియోజకవర్గానికి మంజూరైన రూ.90 లక్షల డీఎంఎఫ్ టీ నిధుల దుర్వినియోగంపై స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జిల్లా పాలనాధికారి భారతి హొలికేరి, మరో అయిదుగురు అధికారులకు 2021 జనవరి మాసంలో హైకోర్టు నోటీసులు జారీచేసింది. నియోజక వర్గంలో నిధుల దుర్వినియోగంపై బీజేపీ మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి, నెన్నెల మండలం గొల్లపల్లి ఎంపీటీసీ సభ్యుడు బొమ్మెన హరీష్ గౌడ్ జనవరి 6న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ప్రజాధనం దుర్వినియోగంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు, కలెక్టర్ హొలికేరితో పాటు మరో ఐదుగురు అధికారులు నోటీసులు జారీ చేసింది. ఐతే ఇంకా జిల్లాలో భూ కబ్జాలు కోన సాగుతున్నాయి. , నత్తనడక న నూతన కార్యాలయాల నిర్మాణాలు జరుగుతున్నాయి. , ఇంకా తదితర సమస్యల పరిస్కారాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండటం తో ఉన్నతాధికారులు సైతం ప్రజల విశ్వసనీయత ను కోల్పోతున్నారు.

**పాలనలో సాంకేతికతను వాడుకోవాలి**

గ్రామంలో కార్యదర్శి నుండి జిల్లా కలెక్టర్ వరకూ.. వార్డు సభ్యుల నుండి మొదలుకుంటే ముఖ్యమంత్రి వరకూ ప్రజల సంక్షేమం కోసమే పని చేయాలి. ఆపద కాలంలో వారికి మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. పాలనాపరమైన వ్యవస్థ ఆగిపోకూడదు . ఈ సందర్భంలోనే , ఇప్పుడే స్పెషల్ ఆఫీసర్ పాత్ర కీలకం.

1) ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం అధికారులతో, సర్పంచ్ ల తో సమన్వయం చేసుకొని సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలి.

2) ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి పనుల సమాచారం ప్రజా ప్రతినిధులకు చేరవేయాలి, వాటిపై అవగాహన కల్పించాలి.

3) టెక్నాలజీని వాడుకొని విరివిగా ( జూమ్ యాప్ లో ) మీటింగులు ఏర్పాటు చేసి కింది స్థాయి అధికారుల తో , సర్పంచుల తో ఎప్పటికి ఎప్పటికప్పుడు స్పెషల్ ఆఫీసర్లు
సమావేశాలు నిర్వహించాలి.

4)అయా గ్రామాల్లో నుంచి వచ్చిన పిర్యాదు లను అదే సమావేశంలో పరిస్కారించెందుకు కృషి చేయాలి.

4) ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి , సంక్షేమం పై సమీక్షించాలి.

5) జిల్లా స్థాయి అధికారులు అవినీతి ఆరోపణలకు దూరంగా ఉండాలి. రాజకీయ నాయకులకు తొత్తులుగా మారకుండా రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి.

## మీరు ఢిల్లీ పార్టీలోకి పోతే మీకు గాని ఆ పార్టీకి గాని ఒనగూడేదేమి లేదు

*(ఈటల రాజేందరన్నకు బహిరంగ లేఖ)*

అన్నా!

ఒక గొప్ప ఆశయం కోసం సుదీర్ఘ కాలం పోరాటం జరిగిన తర్వాత ప్రజల అనేక త్యాగాలతో ఏదో మేరకు ప్రజల ఆకాంక్ష సాధన జరుగుతుంది. అప్పటివరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకుడికి ప్రజలు అధికారాన్ని అప్పచెప్పడం... ఆ తర్వాత క్రమంలో ఆ నాయకుడు నియంతగా మారడం చరిత్ర పోడుగూతా జరుగుతూ వస్తున్నదే. కాని ఆ నియంతృత్వం ఏదో ఒక రోజు మట్టికొట్టుకు పోవాల్సిందే. అయితే నియంతృత్వాన్ని ఎదిరించి నిలిచిన వ్యక్తులే చరిత్రలో నిలబడుతారు.ఇందిరా గాంధి విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి ఈ దేశ చరిత్రలో తన స్థానాన్ని సుస్థిర పరుచుకున్న వ్యక్తి జయప్రకాష్ నారాయణ్.

దేశానికి స్వాతంత్రం వచ్చినంక, స్వాతంత్రం తెచ్చిన పార్టీగా దేశ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు. స్వతంత్రోద్యమ క్రెడిబిలిటీని నెహ్రు ఉపయోగించుకుని మళ్ళీ మళ్ళీ అధికారంలోకి వచ్చాడు. నెహ్రు తదనంతరం వారసురరాలుగా వచ్చిన ఇందిరా గాంధి ఈ దేశానికి ఎమర్జెన్సీ తెచ్చిపెట్టింది. జయ ప్రకాష్ నారాయణ్ ఈ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమం చేసి కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాది పత్యానికి సమాధి కట్టిండు. ఈ ఉద్యమం దేశానికి మురార్జీ దేశాయ్, బీహార్లో లల్లుప్రసాద్, ఉత్తర ప్రదేశ్ లో ములాయం, కర్ణాటక లో దేవెగౌడ...ఇలా అనేక మంది ఉద్దండ నాయకులను అందించింది. ఈ ఉద్యమం దేశ రాజకీయాలను మలుపు తిప్పింది.

దేశ స్వతంత్ర ఉద్యమానికి సారూప్యత ఉన్నదే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగినంక తెలంగాణ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచిండ్రు. మీలాంటి నాయకులున్నందునే టిఆర్ఎస్ ను గెలిపించడం జరిగింది. దేశంలో నెహ్రు తర్వాత వారసత్వంగా వొచ్చిన ఇందిరా గాంధి నియంతగా మారితే తెలంగాణలో కెసిఆర్ కాలం లోనే నియంతృత్వం రాజ్యమేలుతోంది. దీన్ని అడ్డుకోవడానికి తెలంగాణకు ఒక జయప్రకాష్ కావాల్సిందే. ఆ అవకాశం మీకు మాత్రమే దక్కింది.

ఇక చాలా మంది కెసిఆర్ అపార చాణుక్యుడని, ఎవర్ని నిలబడనివ్వడని, అతడు చాలా బలవంతుడని, టైగర్ నరేంద్ర, దేవేందర్ గౌడ్, కొండా లక్ష్మణ్ బాపూజివంటి నాయకులను ఎవరిని నెగలనియ్యలేదని ఈటల రాజేందర్ కూడా నిలబడలేడని నిర్వీర్య పరిచేవారు వుంటారు.అయితే ఆనాటి పరిస్థితులు వేరు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఐక్యత కోసం ఆనాడు తెలంగాణ ప్రజలు ఒకే పార్టీ ఉండాలని కోరుకున్నారు. కనుకనే వారు పార్టీలను పెట్టి నిలుపలేక పోయారు. నేడు తమిళనాడులో డి ఎం కె, అన్నా డి ఎం కె లాగా తెలంగాణ లో ప్రజలు మరో తెలంగాణ ఆత్మగౌరవ పార్టీని కోరుకుంటున్నారు. తమరు కూడా గులాబీ ఓనర్ల మంటూ చెప్పిన విషయం ప్రజలు మరిచిపోలేరు. మేము ఒకనాడు బయట ఉండి కూడా గులాబీని బలపరిచిన వారమే. శ్రీకాంతాచారి మొదలు ఎంతో మంది త్యాగదనులు గులాబీ జెండా పట్టుకుని ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. జైళ్ల పాలయిండ్రు. చిత్రహింసల పాలయిండ్రు. అటువంటి జెండాను రూపకర్తలు, ఓనర్లు కెసిఆర్ జేబులో పెట్టి నిరాయుదులుగా బయటకు వచ్చి నిర్వీర్యం కావడమో, నామమాత్రంగా మిగిలి పోవడమో జరుగుతూ వచ్చింది. చివరగా మీవంతు వచ్చింది.

ఎవరు చెప్పని మాట మీరు చెప్పారు. గులాబీ ఓనర్లమన్నారు. ఆత్మగౌరవం, ప్రజాస్వామ్యమన్నారు.ప్రజలు తమరిలో ప్రత్యామ్నాయం చూసుకున్నారు.మరి గత గత నాలుగు రోజుల నుండి ఢిల్లీ పార్టీలో కలువ బోతున్నారని వార్తలు వస్తున్నాయి. జూన్ మూడవ తేదీ ముహూర్తమని కూడా ఒక వార్త వచ్చింది. మీనుండి దీనికి సంబంధించి ఎలాంటి క్లారిటీ రావడం లేదు. దీన్ని బట్టి అది నిజమే కావచ్చునని అనుమానిస్తున్నాం. ఈ నిర్ణయంతో మీరు చెప్పిన గులాబీ ఓనర్లమనే మాట వదిలేసుకున్నట్టు అవుతుంది. ప్రజాస్వామ్యం, ఆత్మగౌరవం ఢిల్లీ పాదాల కాడ తాకట్టు పెట్టినట్టే అవుతుంది. ఒకవైపు ఢిల్లీ పొలిమేరలో రైతుల పోరాటం మీరు చూస్తూనే వున్నారు. మరో వైపు దేశంలో ఆరోగ్య సంక్షోభానికి ప్రధాన బాధ్యత ఢిల్లీ పార్టీదేనని ఆరోగ్యమంత్రిగా చేసిన మీకు ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.

ఇక కెసిఆర్ అణచివేతను తట్టుకోగలనా అనే అనుమానం మీకు రావచ్చు. రాష్ట్రంలో తీవ్రమైన ఆరోగ్య సంక్షోభం ఏర్పడి ప్రజలు దుర్భర పరిస్తితుల్లోకి నెట్టబడుతున్నరు. ఎంతటి చాణుక్యుడైన పోయే కాలమొస్తే తప్పులమీద తప్పులు చేస్తాడు. చాణుక్యం అయినాఎదో ఒక రోజు సంక నాకి పోతుంది. ఆ సమయం కూడా వచ్చింది. లాక్ డౌన్ పెట్టనన్న మూడు రోజుల్లోనే లాక్ డౌన్ పెట్టాడు. మీ భూమి విషయంలో హై కోర్ట్ మొట్టికాయలు పడ్డాయి. ఎవ్వరి విషయంలో బయపడనంత మీ విషయంలో కెసిఅర్ భయపడుతున్నాడు.

చివరగా ఒక్క మాట మీరు స్వంతంగా పార్టీ పెట్టగలిగేతే మంచిది. అంత లేదనుకునుకుంటే జయప్రకాష్ నారాయణ్ లాగా ఒక ఆత్మగౌరవ ప్రజా స్వామ్య ఉద్యమాన్ని నిర్వహించండి. అట్ల గాకుండా మీరు ఢిల్లీ పార్టీలోకి పోతే మీకుగాని, మిమ్మల్ని కలుపుకుంటున్న ఆపార్టీకి తెలంగాణల ఒనగూడేదేమి లేదు. ఆత్మగౌరవం, ప్రజాస్వామ్యం కోసం తెలంగాణ తల్లి మరో నాయకుణ్ణి కంటుంది. ప్రజల నుండి మరో నాయకుడు పుడుతాడు. సమయం పడుతుంది అంతే.

**ఆరోగ్య తెలంగాణ దండాలతో...**

(1)బత్తుల సిద్దేశ్వర్లు, 9704672813,

(2)మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం,9849983139,

(3)బెల్లి కృష్ణ యాదవ్, కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సమితి

(4) పటేల్ వనజ అక్క, కాంటెస్టెడ్ %మీూా% భూపాల్ పల్లి,

(5)సాయిని నరేందర్, కన్వీనర్, బీసీ స్టడీ ఫోరం,

(6)పెండ్యాల మధుసూధనా చారి, అడ్వైజర్,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

(7)దేవరకొండ నరేష్ చారి, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం,

(8)ఎర్ర మల్లేష్, ఆరోగ్య ఉద్యమ కారులు,

(9)వాసు %ఖ% యాదవ్, కో కన్వీనర్, గొల్ల కుర్మ హక్కుల పోరాట సమితి,

(10)రావుల కోటయ్య ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,

(11),మాచర్ల శ్రీనివాస్ రజక, రాష్ట్ర బీసీ నాయకులు, ప్రజా సంఘాలు, బీసీ, ఎస్సీ,ఎస్టీ కుల సంఘాల నాయకులు.

## సింగరేణి మొండి వైఖరికి నిరసనగా సబ్బని కృష్ణ అర్ధనగ్న ప్రదర్శన




**బెల్లంపల్లి మే 29 ప్రజా పాలన ప్రతినిధి:** సింగరేణిలో యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తూ కార్మికుల ప్రాణాలతో చలగాటమాడుతూ కార్మికుల మృతికి కారణమవుతున్నాయని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ ఒక ప్రకటనలో నిరసన తెలిపారు. శనివారం బెల్లంపల్లిలోని తన పార్టీ కార్యాలయంలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికిస్తూ మరణమృదంగం మోగిస్తున్నా కరోనా మహమ్మారి వల్ల దేశంలో లక్షలాది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని, అన్ని రాష్ట్రాలలోని ప్రభుత్వాలు లాక్ డౌన్ ప్రకటించి ప్రజల ప్రాణాలు కాపాడడానికి ప్రయత్నాలు చేస్తున్న ఈ సమయంలో తెలంగాణలోని బొగ్గు గనుల్లో సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి మీద చూపిస్తున్న శ్రద్ధ కార్మికుల ప్రాణాల పట్ల చూపించక పోవడం సింగరేణి యాజమాన్యం అవివేకానికి, అనాలోచిత విధానాలకు నిదర్శనమని ఆయన అన్నారు, కార్మికుల ప్రాణాలంటే యాజమాన్యానికి గడ్డిపోసతో సమానమైనా యని,గోలేటి నుండి కొత్తగూడెం వరకు ఉన్న బొగ్గు బావుల్లో పనిచేస్తున్న పర్మినెంటు కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు ఎంతో మంది కరోనా వల్ల చనిపోయారని, చాలామంది ఆస్పత్రుల్లో ఉన్నారని, ఇంకా చనిపోతున్నారని,ఇప్పటికైన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కలుగజేసుకొని సింగరేణిలో లాక్ డౌన్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కరోనాతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షలు నష్టపరిహారం కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు 25 లక్షలు నష్టపరిహారం తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సింగరేణిలో వెంటనే లాక్ డౌన్ ప్రకటించాలని ఆయన కోరారు.

## కాచనపల్లి అమరులు వీరమరణం చెంది నేటికి 30 సంవత్సరాలు



1991, 29 మేన జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరులైన కోటన్న, నంబూరి సీతారామారావు, సుసేన, చింతా లక్ష్మి, నోముల పరశురాములు వీరయోధులకు ఇఫ్టూ ఆఫీసు లో పట్టణ కమిటి అద్వర్యం లో నివాళ్లు అర్పించారు. అనంతరం న్యూ డెమోక్రసీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి పి.సతీష్ ,సబ్ డివిజన్ కార్యదర్శిఆజాద్ లు మాట్లాడుతూ పేద ప్రజల విముక్తి కోసం దున్నేవాడిదే భూమి నినాదం కొరకు ఉద్యమించి వారి నూరేళ్ల జీవితాన్ని ప్రజలకు అంకితం ఇచ్చిన వీర పుత్రు లని అన్నారు. మండల ఉపాధ్యక్షురాలు చింతా లక్ష్మి. రైతు కూలీ సంఘం నాయకులు నంబూరి సీతారామారావు. నోముల పరశురాములు. పీవోడబ్ల్యూ నాయకురాలు సుసేన లను పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారని అన్నారు. కామ్రేడ్ కోటన్న దళం పై ఏకపక్షంగా కాల్పులు జరిపి వయోవృద్ధులైన కోటన్నను కనికరంలేని కసాయి పోలీసు కాల్చి చంపారని అన్నారు. వారిని కాల్చి చంపి నంతా మాత్రాన వారి ఆశయాలను వారి లక్ష్యాలను చంపలేరు అని గుర్తు చేశారు.

కాచనపెల్లి అమరవీరులు నేటికీ వీరమరణం పొంది 30 ఏళ్ళు అవుతుందని వారు పేద ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నారని అన్నారు. బడుగు బలహిన పెద ప్రజల సమస్యలపై నిత్యం ఉద్యమించారని అనారు. ప్రజల మనస్సులో చెరగని ముద్ర వెసుకున్నారని అన్నారు. వారి అశయ సాదన కై ఉద్యమించాలని కొరారు. పట్టణ నాయకులు సమ్మయ్య అధ్యక్షతన కచన పల్లి అమరవీరులకు. జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షులు యన్ .సంజీవ్ డివిజన్ నాయకులు సమ్మయ్య, రామక్రిష్ణ. క్రిష్ణ విజవ్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దొంగ అరెస్ట్

**ఖమ్మం మే 29 (ప్రజాపాలన ప్రతినిధి) :** ఖమ్మం జిల్లా ఖమ్మం రైల్వే స్టేషన్‌లో డి ఎస్ పి మల్లారెడ్డి సర్ రైల్వే కాజీపేట గారి ఆదేశం మేరకు జీఆర్పీ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రవికుమార్ మరియు ఆర్పీఎఫ్ సీఐ మధుసూదన్ ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్రెడ్డితోపాటు జీఆర్పీ మరియు ఆర్పీఎఫ్ సిబ్బంది అందరూ కలిసి ఖమ్మం రైల్వే స్టేషన్లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద స్థితిలో ఉన్న పల్లపు గోపీ మహబూబాబాద్ చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా అతను పూర్వం కృష్ణాజిల్లాలోని విజయవాడలో చిన్నపిల్లల జైల్లో దొంగతనం కేసులో ఉన్నట్లుగా అలాగే ఖమ్మం వన్టౌన్లోని ఒక కేసులో కేసులో కొన్ని రోజులు జైలుకు వెళ్లినట్లుగా ఒప్పుకున్నాడు అదేవిధంగా ఈ నెల ఐదో తారీఖున మోటమర్రి, మధిర రైల్వే స్టేషన్ల మధ్య వెళుతున్న గంగా కావేరి ఎక్స్ప్రెస్లు దోపిడీ చేసి రెండు బ్యాగులను తీసుకొని వెళ్లినట్లుగా ఒప్పుకున్నాడు ఆ రెండు బ్యాగుల్లో ఒక బ్యాగు లో ఒక బ్యాగ్లో ఉన్న సెల్ఫోను, ఒక వాచ్ ను దొంగతనం చేసుకొని మరియొక బ్యాగులో ఉన్న ఆరు తులాల బంగారం మరియొక మూడు సెల్ఫోన్లను దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నాడు మరియు రెండు నెలల క్రితం నుండి రైళ్ళల్లో తీసుకున్న ఎనిమిది సెల్ఫోన్ దొంగతనాలు కూడా కూడా ఒప్పుకొని స్వాధీనపరచినాడు. వీటి మొత్తం విలువ సుమారుగా ఆరు లక్షల రూపాయలు ఉంటుంది వీటన్నింటినీ స్వాధీనం చేసుకుని పోలీస్ వారు ఈరోజు దోపిడీ కేసులో పల్లె గోపిని రిమాండ్ కు తరలించడం జరిగినది వీరితోపాటు దొంగసొమ్ముని తీసుకున్న వారిని కూడా అరెస్ట్ చేయడంజరిగినది . డీఎస్పీ గారి ఆదేశాల మేరకు అతనిపై సస్పెక్ట్ షీట్ ను ఓపెన్ చేసి, నిరంతరం అతనిపై నిఘా ఉంచబడుతుంది. ఇట్టి దోపిడీ కేసును త్వరగా ఛేదించిన ఛేదించిన సీఐ ఇంద్రసేనారెడ్డి మరియు ఎస్సై రవికుమార్లను జీఆర్పీ బృందం సత్యనారాయణ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుళ్లలు రామకృష్ణ కళ్యాణ్ సతీష్కుమార్‌ను డీయస్పీ ప్రశంసించారు.



## డ్రీం ఇండియా న్యూస్ ఎడిటర్ రవికుమార్ అనారోగ్యంతో కన్నుమూత



**హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :** డ్రీమ్ ఇండియా న్యూస్ మాస పత్రిక న్యూస్ ఎడిటర్ రవికుమార్ శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు ఉస్మానియా హాస్పిటల్ లో కన్నుమూశారు . గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయనకు ఆరోగ్యం మరింత క్షీణిస్తూ వచ్చింది. రెండు కిడ్నీ లు ఫెయిల్ అవడంతో 15 రోజుల క్రితం ఉస్మానియా హాస్పిటల్లో చేరిన ఆయన గత నాలుగు రోజుల క్రితం కోమాలోకి వెళ్లారు . రవికుమార్ స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లో ని ఏలూరు. ఇరవై ఐదు సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వచ్చిన ఆయన లక్డీకాపూల్ లో నివాసం ఉంటున్నారు . ఎనిమిది సంవత్సరాల పాటు సాక్షి దినపత్రిక సర్క్యులేషన్ విభాగంలో లో పనిచేసిన ఆయన తర్వాత వివిధ పత్రికల్లో మీడియా ప్రతినిధిగా పనిచేసి డ్రీం ఇండియా మాసపత్రిక ను స్థాపించారు ఎంతో మంది మేధావులను , రాజకీయ నాయకుల ను వెలుగు లోనికి తెచ్చిన ఘనత రవికుమార్ ది . శేరిలింగం పల్లి ప్రెస్ క్లబ్ యూనియన్ ఆయన మృతి చెందడం పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి ని తెలియజేశారు . ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక రెండు తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ గుంపర్తి భాస్కర్ రావు ఆయన మృతి పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ రవికుమార్ తో ఆయనకున్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రఘాడ సానుభూతిని తెలియజేశారు .

## భోజనాల పంపిణీ కార్యక్రమం




**అశ్వారావుపేట, ప్రజా పాలన ప్రతినిధి :** అశ్వారావుపేట మండలంలోని శనివారం రోజు చేగువేర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట లో కరోన సెకండ్ వేవ్ కారణంగా బోర్డర్ చెక్ పోస్ట్ దగ్గర తమ ప్రాణాలను లెక్కచేయకుండా డ్యూటీ చేస్తున్న పోలీస్ వారికి,ఆశ వర్క్స్, మరియు రెవిన్యూ డిపార్ట్మెంట్ వారికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది, అదేవిధంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ఐసోలాషన్ వార్డ్ లో ఉన్నటువంటి కరోన పేషెంట్ లకు, పేరాయిగూడెం పంచాయతీ వర్కర్స్ మరయు బస్టాండ్,రోడ్డుసైడ్ ఉన్న అన్నార్తులకు భోజలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చొక్కా అశోక్ బాబు, బండారు హరిశ్,చిప్పనపల్లి శ్రీనివస్,తగరం సాయితేజ,బత్తుల ప్రేమ్ కుమార్, శలోము పాల్గొన్నారు.

## కరోనా మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన పీఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు



**ఖమ్మం మే 29 ప్రజా పాలన ప్రతినిధి : అశ్వారావుపేట :**నారాయణపురం కాలనీ గ్రామ నివాసి నంబురి గ్రేషమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో(కోవిడ్) బాధపడుతున్నారు. శ్వాస తీసుకోటంలో ఇబ్బంది ఉండటం వల్ల కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. వ్యాధి విషమించడంతో శనివారం ఉదయం నంబూరి గ్రేషమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న పీఎస్ఆర్ యూత్ నాయకులు, పీఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు జక్కుల రాంబాబు వెంటనే స్పందించి స్థానిక పంచాయతీ కార్యాలయానికి విషయం తెలిపి, తన సహచరులతో కలిసి పీపీఈ కిట్లు ధరించుకొని దహన సంస్కారాలు నిర్వహించారు. కరోనాతో గత ఏడాది కాలంగా ఇబ్బంది పడుతున్న స్థానికులకు నిత్యవసర సరుకులను, కూరగాయలను, మాస్కులను, శ్యానిటైజర్ను నిత్యం అందచేస్తూ, స్థానికులకు కరోనా పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అండగా ఉంటున్న రాంబాబును ఖమ్మం మజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## పాష్ కాలనీలో నిరుపేదలకు ఆహారం ప్యాకెట్లు



**బాలపూర్, ప్రజాపాలనప్రతినిధి :** సప్త సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ సమస్యనైనా సునాయాసంగా తీర్చిదిద్దిన నాయకుడని బిజెపి నేతలు అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేషన్ బీజేపీ కార్పొరేటర్లు ల ఆధ్వర్యంలో పాష్ కాలనీ నిరుపేదలకు 150 మందికి ఆహార ప్యాకెట్లు శనివారం నాడు అందజేశారు. అనంతరం కార్పొరేటర్స్ మాట్లాడుతూ..... కేంద్ర పథకాలు ప్రజలకు అందే విధంగా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిరుపేదలకు ఆహార ప్యాకెట్ అందజేస్తూ, నరేంద్ర మోడీ చేసిన మంచి పనులలో రామ మందిరాన్ని సునాయాసంగా తీర్చిదిద్దారునీ, భారత దేశానికి ఇలాంటి నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ వస్తుందనే నమ్మకం ఉందని, ఈయన నాయకత్వంలో ప్రజలు అందరూ సుఖంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసునూరి బిక్షపతిచారి, ముత్తంగి కరుణానిధి, ఏ అమర్నాథ్ రెడ్డి, కోదూరు సోమేశ్వర్, పాండు, వినేష్, పద్మనాయక, శ్రీనివాస్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి



**గుమ్మడిదల, ప్రజాపాలనప్రతినిధి :** గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని వీరభద్రనగర్ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమలను ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ద్యేయంగా పనిచేస్తుందని,అందులో భాగంగా గ్రామ పంచాయతీ నిధులు సుమారు 50 లక్షల రూపాయల అంచనాతో సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్‌లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవరెడ్డి,ఎంపిటిసి నాగేందర్ గౌడ్, సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రప్ప, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి,గ్యారాల మల్లేష్, చక్రపాణి,గోపాల్, వార్డు సభ్యులు నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జైస్వాల్ ట్రేడర్స్ వారు ఆవిరి పరికరాలను శానిటేషన్ సిబ్బందికి అందజేత



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** కరోనా సమయంలో శానిటేషన్ సిబ్బంది సేవలను మరువలేనిదని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని నాదర్గుల్ లో జైస్వాల్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి చేతుల మీదగా సానిటేషన్ సిబ్బందికి ఆవిరి పట్టే పరికరాలను పంపిణీ చేశారు. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..... కరోనా సమయంలో శానిటేషన్ సిబ్బంది సేవలను గుర్తించి వారికి ఉపయోగపడే ఆవిరి పట్టుకునే పరికరాలను చేస్తున్న నితిన్ జైస్వాల్ కి కృతజ్ఞతలు తెలిపారు. కరోనా నుండి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండలని మాస్కు తప్పక వాడాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, వైద్యాధికారి శ్రీనివాస్, సి హెచ్ ఓ నర్సింగ్ రావు, ఆశా కార్యకర్తలు, జస్వాల్ ట్రేడర్స్ నిర్వాహకులు మోరియా నితిన్ జైస్వాల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ బాధితులకు రక్షణ కవచం:ఒంగోలు పోలీసు కోవిడ్ కేర్ కేంద్రం

ఒంగోలు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: ఒంగోలులోని పోలీస్ కోవిడ్ కేర్ కేంద్రాన్ని కోవిడ్ రోగుల సంరక్షణకు చిరునామాగా తీర్చిదిద్దనున్నట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ చెప్పారు. కోవిడ్ బారినపడిన చికిత్స పొందుతున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యం,ఫిటినెస్ పెంపొందించడానికి జివ్ ఏర్పాటుకు శనివారం ఆయన శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పోలీస్ సిబ్బంది,పోలీస్ కుటుంబాలు యొక్క సంక్షేమమే ధ్యేయంగా రూపకల్పన చేయటం జరిగిందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కోవిడ్ సెంటర్ నందు మంచి సౌకర్యాలను కల్పించి అందులోనే చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునే సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. డాన్స్ బేబీ డాన్స్, మెడిటేషన్, యోగ, కార్యక్రమాలు నిర్వహించుకునే సదుపాయం కల్పిస్తామన్నారు. అంతే కాకుండా ఉదయాన్నే వాకింగ్ చేయడానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. , ఇంకా మెరుగైన సేవలను అందించడానికి పాజిటివ్ వచ్చిన వ్యక్తుల యొక్క ఆరోగ్యాన్ని పెంపొందించడానికి జిమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. దీని వలన అందరూ ఆరోగ్యవంతంగా ఉండటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, కోవిడ్ చికిత్సపొందుతున్న సిబ్బందికి మానసిక ఆరోగ్యానికి సంబంధించిన పలువిధాల కార్యకలాపాలు చేసినట్లు తెలియజేశారు. అనంతరం ఎస్పీ పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. ఈ కోవిడ్ కేర్ సెంటర్ నిర్మాణం దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక వినూత్నఆలోచన అనటంలో అతిశయోక్తి లేదన్నారు .ఇక్కడ లభించే సంక్షేమం, వైద్యం, వినోద కార్యకలాపాలు, సామాజిక మద్దతు, మానసిక ఉల్లాసం, తగిన పౌష్టికాహారపు అలవాట్లు వలన పాజిటివ్ వచ్చిన సిబ్బంది వారి యొక్క ఇళ్ళను కూడా మరిచిపోయి, ఇక్కడే సంతోషంగా గడపటానికి ఇష్టపతున్నారంటే ఇక్కడ ఉన్న సౌకర్యలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అడిషల్ ఎస్పీ (అడ్మిన్) బి.రవిచంద్ర , అడిషల్ ఎస్పీ ఓఎస్డీ శ్రీమతి కె.చౌడేశ్వరి , డిటిసి డిఎస్పీ శ్రీ జి.రామకృష్ణ ,డిఎస్బి డిఎస్పీ బి.మరియదాసు , దిశ డిఎస్పీ యం.ధనుంజయుడు , ట్రాఫిక్ డిఎస్పీ యన్.సురేంద్ర, ఏఆర్ డిఎస్పీ శ్రీ కె.రాఘవేంద్రరావు మరియు కోవిడ్ సెల్అధికారులు పాల్గొనారు.

## మానవత్వం చాటిన బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** లాక్ డౌన్ సమయంలో అటుగా ఎండలో వెళ్తున్న మతిస్థిమితం లేని వ్యక్తిని చూసి తక్షణమే అక్కున చేర్చుకొని, తను తెచ్చుకున్న టిఫిన్ బాక్స్‌నీ ఆ మతిస్థిమితం లేని వ్యక్తికి ఆకలితో అల్మట్టిస్తున్నాడని తెలుసుకొని, అన్నం పెట్టి కాసేపు నీడలో కూర్చోబెట్టారు. ఆ మతిస్థిమితం లేని వ్యక్తి లో ఆనందభాష్పాలు వెదజల్లుతుంటే ప్రతి ఒక్కరు మానవత్వాన్ని చాటిన పోలీస్ అన్నారు.

# నాయి బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోండి



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** న్యూస్ కరోనా బారిన పడి బాధలు పడుతున్న వారిని ఆదుకున్న కంటెస్టెంట్ కార్పొరేటర్ బిజెపి నాయకుడు శివారెడ్డి ఆర్థిక సాయం. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ 5వడివిజన్‌లో ఉన్నటువంటి నాయని బ్రాహ్మణులు నరసింహ (30) బీ. మహేష్ (27) ఈ మధ్యకాలంలో కరోనా వచ్చి పదిహేను రోజులైనా ఇంట్లో ఉంటే ప్రభుత్వ అధికారి కానీ, స్థానిక నాయకులు గానీ, పలకరించిన నాథుడు లేడని, మాలాంటి నిరుపేదలకు కరోనా వస్తే పలకరించే వాళ్ళు కరువయ్యారని అన్నారు. అప్పుడు చాలా ఇబ్బందులకు గురి అయిన సందర్భంలో బిజెపి నాయకుడు కంటెస్టెంట్ కార్పొరేటర్ శివారెడ్డి నిత్యావసర సరుకులు బియ్యము ఇచ్చారని కరోనా వైరస్ ను జయించిన వ్యక్తులు చెప్పారు. కరోనా తీవ్రత వల్ల లాక్ డౌన్ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన నాలుగు గంటల సమయం కనీసం 300 రూపాయలు కూడా రావడంలేదని, వెంటనే ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. షాప్ అద్దె కట్టలేక నిత్యావసర సరుకులను కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నారనీ, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బిజెపి నాయకుడు శివారెడ్డి మాట్లాడుతూ.... స్థానిక నాయకులు, ఆర్థికంగా ఉన్న వారు ఇలాంటి నాయి బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోగలరని మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరిని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేశారు.

## తాండూర్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, మే 29 , ప్రజా పాలన ప్రతినిధి :** బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని తాండూరు రూరల్ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో ఉన్న డాక్టరు లేకపోవడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు, స్థానిక సిబ్బందితో మాట్లాడుతూ అక్కడి రోగులకు స్వయంగా డ్రై ఫ్రూట్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో తాండూర్ ఎంపిపి ప్రణయ్, ఇంచార్జ్ సర్పంచ్ నజీఖాన్, అభినవ సంతోష్, కొమ్మెర లక్ష్మణ్ ,శివ పాల్గొన్నారు.

## బాల్క సుమన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు



**బెల్లంపల్లి మే 29 ఇది ప్రజా పాలన ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ తండ్రి బాల్క సురేష్ ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావులు. శనివారం నాడు మృతి చెందిన బాల్క సురేష్ ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేష్ మృతి పార్టీకి తీరనిలోటని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పరిశీలన



**గుమ్మడిదల, ప్రజాపాలన ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం రామ్ రెడ్డి బాయ్ గ్రామంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్పిటిసి కుమార్ గౌడ్ పలు సిసి రోడ్ల ప్రతిపాదనను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పనిచేస్తున్నారని ఆయన అన్నారు కార్యక్రమంలో భాగంగానే రామ్ రెడ్డి బాయ్ గ్రామంలో సుమారు 900 మీటర్ల సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే తన సొంత నిధులతో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్ది విజయభాస్కర్ రెడ్డి దామోదర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి పద్మా రెడ్డి గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం బస్తాలు



**గుమ్మడిదల, ప్రజాపాలన ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలో కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తిగా తడిసి ముద్దైన ధాన్యం బస్తాలు,శనివారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షాలకు ధాన్యం బస్తాలు పూర్తిగా తడిసి పోయాయి.దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. పండించిన ధాన్యాన్ని అమ్మేందుకుఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉన్న రైతులందరు ఆందోళన చెందుతున్నారు. ఒక్కసారిగా భారీ గాలివానతో కురిసిన వర్షానికి ధాన్యం బస్తాలు పూర్తిగా తడిసి ముద్దైయ్యాయని, అధికారులు స్పందించి సకాలంలో తగు చర్యలు తీసుకుంటే ఇలాంటి దుస్థితి ఎదురయ్యేది కాదని, సివిల్ సప్లై అధికారులు ఉన్నారా లేరా అన్నట్టు వ్యవరిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్కప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది


Continue Page No. 2

# వైద్యసిబ్బంది చేస్తున్న సేవలు మరువలేనివి



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** కరోనా అంటేనే భయపడే ప్రజలు, వైద్యసిబ్బంది అందిస్తున్న సేవలకు సెల్యూట్ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కరోనా బారినపడిన నిరుపేద కుటుంబాలకు శనివారం నాడు డ్రై రేషన్ ను కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి అందజేశారు. ఆవెం మాట్లాడుతూ..... కరోనా బారిన పడిన ప్రతి ఒక్కరు పోషకాహారాన్ని మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని అన్నారు. వైద్య సిబ్బంది, మారి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ల వారి సేవలు మరువలేనివని గత సంవత్సరం కూడా విపత్కర పరిస్థితుల్లో కూడా ఎంతో మంది నిరుపేద ప్రజలకు ఇలాంటి సేవలు చేస్తున్నటువంటి వారికి ధన్యవాదాలు తెలిపారు. కరోనా అంటేనే భయపడి పారిపోతున్న ఈ రోజుల్లో ఎలాంటి భయం లేకుండా కోఆర్డినేటర్, వారి సభ్యులు అందిస్తున్న సేవలు నిజంగా మరువలేనివని వారందరికీ సెల్యూట్ నీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, మీర్ పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, నాయకులు దీప్ లాల్ చౌహాన్ , బాలాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనివాస్ , సిహెచ్ ఒ నర్సింగ్ రావు, వినోద్ కుమార్, భారత గ్రామ నవనిర్మాణ (మారి ) స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సాంబ శివ, శివాని రెడ్డి, మహేశ్వరి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపాలన**

**సంపాదకీయం**

**ఆదివారం 30, మే 2021**

# కొనుగోలు కేంద్రాల్లో రైతు నిలువు దోపిడీ !

ధాన్యం తూకం వేసినాక తాలు ఉందని కొనుగోలు కేంద్రాల్లోనే 40 కేజీలకు 42 కేజీలు తీసుకుంటున్నారు. ఇలా తూకం వేయడం వలన సంచి బరువు తీయగా క్వింటాలుకు 3 కేజీల దాకా రైతుకు నష్టం జరుగుతున్నది. ధాన్యం మిల్లర్ల వద్దకు వెళ్ళిన తరువాత ఏదో ఒక వంకతో క్వింటాలుకు 3 నుంచి 5 కిలోలు, కొన్ని జిల్లాల్లో సంచికి 3 కిలోలు తాలు పేరు మీద కడ్తా తీసుకుంటున్నారు. సంచికి 3 కిలోలు అంటే క్వింటాలుకు 7 కిలోలు, కొనుగోలు కేంద్రాల్లో తీసినది కలిపితే మొత్తం క్వింటాలుకు 10 కిలోలు రైతు నుంచి దోపిడీ చేస్తున్నారు.

ఈవేసవి వరి పంటను కొనుగోలు చేయం అని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇదివరకు ప్రకటించింది. ఏ పంట అయినా సాగు చేసుకోండి ఎక్కడైనా అమ్ముకోండి అంది. తీరా పంట చేతికొచ్చినాక ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని చెప్పి కొనుగోలు కేంద్రాలను మొదలు పెట్టింది. రైతుల ఒత్తిడి మేరకు ఈ కొనుగోలు కేంద్రాలు మొదలు పెట్టారేగానీ, కొనుగోళ్ళు ఆశించిన స్థాయిలో లేవు. ఈ కొనుగోలు వ్యవస్థలో ఏమి జరుగుతుంది అనేది ఒక్కసారి చూద్దాం.

రైతులు పండించిన ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తుంది. దీని కోసం సహకార సంఘాలు, ఐకెపి, మార్కెట్ వ్యవస్థలను వాడుకొని వారికి కమిషన్ ఇచ్చి ధాన్యం సేకరిస్తుంది. ఈ సేకరణ మొత్తం పౌరసరఫరాల శాఖ, చైర్మన్ ఆహార కమిషన్, జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిసిఓల పర్యవేక్షణలో జరుగుతుంది. మరి ఇంతమంది అధికారులు ధాన్యం సేకరణలో తలమునకలై పని చేస్తుంటే మిల్లర్ల పెత్తనం ఎందుకు ఉంటుంది? జిల్లా అధికారులకు మిల్లర్ల దోపిడిని అడ్డుకునే అధికారం లేనప్పుడు వారికి పర్యవేక్షణ ఎందుకు అప్పచెప్పాలి? మిల్లర్ల వెనుక ఎవరి హస్తం ఉన్నదో చూద్దాం.

2020 వేసంగి ధాన్యం కొనుగోలులో తీవ్రమైన అవినీతి జరిగింది. అది ఇప్పుడు కూడా జరుగుతున్నది. రైతులు రెండు విధాలుగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం వల్ల రైతు ధాన్యం చేతికొచ్చాక ఇరవై ఐదు రోజులైనా ధాన్యం తూకం వేయటం లేదు. వర్షం ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు రేయింబవళ్ళు ధాన్యం రాశుల మీద పట్టాలు కప్పడం, తీయడంతోనే సరిపోతున్నది. తూకం వేసినాక లారీలు రాక పది నుంచి పదిహేను రోజులదాకా ధాన్యం నింపిన సంచులకు రైతులే కాపలా కాస్తున్నాడు. వర్షం వచ్చి సంచుల అడుగున తడిసి మొలకలు వచ్చిన సందర్భాలు అనేకం. రైతుల ఒత్తిడి మేరకు తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం అని ప్రభుత్వం ప్రకటించింది కానీ, తూకం వేసిన ధాన్యం తడిస్తే తీసుకుంట లేరు. తూకం వేసిన ధాన్యంతో రైతుకు సంబంధం ఉండకూడదు.

ఆ ధాన్యం రైతు నుంచి కొనుగోలు చేసినట్టే భావించాలి. కానీ ఇక్కడ కొనుగోలు చేసిన తరువాత దానికి రైతునే బాధ్యుడిని చేస్తున్నారు. లారీలను సమకూర్చడంలో అధికారుల నిర్లక్ష్యానికి రైతు ఎందుకు నష్టపోవాలి? వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలంలో జూర్యాల గ్రామంలో జంగా పెద్దనర్సింలు అనే ఒక రైతు ఐకెపి కేంద్రంలో 160 బస్తాలను తూకం వేసాడు. పదిహేను రోజులైనా ధాన్యం బస్తాల తరలింపు జరగకపోవటంతో భార్యాభర్తలు ఇద్దరూ రేయింబళ్ళు ధాన్యానికి కాపలా ఉండాల్సి వచ్చింది. తమ కంటే వెనుక తూకం వేసిన ధాన్యాన్ని తరలిస్తున్నారని కేంద్రం నిర్వాహకులను నిలదీసి, అనంతరం ఆ విషయం మీద భార్యాభర్తలు గొడవ పడ్డారు. భార్య పద్మ మనస్తాపానికి గురై పొలం వద్దనే చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ధాన్యం రవాణాకు సంబంధించి కాంట్రాక్టు దక్కించుకున్నవారు లారీలను సమకూర్చకపోతే అధికారులు వారి మీద ఎందుకు చర్యలు తీసుకోరు? ఈ విషయంలో పౌరసరఫరాల శాఖ చైర్మన్, ఇతర అధికారులు ఏమి చేస్తున్నట్లు? చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఓ పక్క ప్రభుత్వం చెబుతున్నా మంత్రులూ, ఎమ్మెల్యేలూ లారీలు సమకూర్చడంలో ఎందుకు శ్రద్ధ చూపడంలేదు? రాజకీయ సమావేశాలకు ఎన్ని వాహనాలనైనా సమకూర్చుకునే మంత్రులు ఇప్పుడు రైతుల ధాన్యం తరలించడానికి ఎందుకు వాహనాలను సమకూర్చలేకపోతున్నారు?

మొత్తం కోటీ 20 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 54లక్షల క్వింటాళ్లను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇప్పటికే రెండు నెలలు అయ్యింది. మిగిలిన ధాన్యం కొనుగోలు ఎప్పుడు పూర్తి అవుతుంది? ముఖ్యమంత్రి పది రోజుల్లో కొనుగోలు అయిపోవాలి అని చెబుతున్నారు. కానీ రెండు నెలల్లో 54 లక్షలే సేకరిస్తే, కేవలం పది రోజుల్లో మిగిలిన 65 లక్షల వరకు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం సాధ్యమవుతుందా?

ధాన్యం తూకం వేసినాక తాలు ఉందని కొనుగోలు కేంద్రాల్లోనే 40 కేజీలకు 42 కేజీలు తీసుకుంటున్నారు. ఇలా తూకం వేయడం వలన సంచి బరువు తీయగా క్వింటాలుకు 3 కేజీల దాకా రైతుకు నష్టం జరుగుతున్నది. ఏమి చేయలేక రైతు ఇటువంటి తరుగుకు ఒప్పుకున్నా, తూకం వేయగానే రైతుకు ట్రక్ రసీదు ఇవ్వడం లేదు. ధాన్యం మిల్లర్ల వద్దకు వెళ్ళిన తరువాత కూడా ఏదో ఒక వంక పెట్టి క్వింటాలుకు 3 నుంచి 5 కిలోలు, కొన్ని జిల్లాల్లో సంచికి 3 కిలోలు అని తాలు పేరు మీద కడ్తా తీసుకుంటామని రైతులను బెదిరిస్తున్నారు. సంచికి 3 కిలోలు అంటే క్వింటాలుకు 7 కిలోలు, కొనుగోలు కేంద్రాల్లో తీసినది కలిపితే మొత్తం క్వింటాలుకు 10 కిలోలు రైతు నుంచి దోపిడీ చేస్తున్నారు. రైతులు ఎంత మొత్తుకున్నా, ఆధారాలతో సహా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మిల్లర్ల దోపిడీని అధికారులు నిలువరించటం లేదు. బహుశా మిల్లర్ల దోపిడీలో పౌరసరఫరాల శాఖ చైర్మన్‌కు, ఆయా జిల్లాల మంత్రులకు, అధికారులకు సంబంధాలు ఉండబట్టే ఈ దోపిడీ జరుగుతుందని అనుకోవచ్చు.

ఖమ్మం జిల్లాలో ట్రక్కు రసీదు నంబరు 22652తో ఏడుగురు రైతులు 800 ధాన్యం బస్తాలు పంపితే, మిల్లర్ల వద్దకు వెళ్ళిన తర్వాత ట్రక్కు రసీదు నంబరు 22658గా మార్చి 47 బస్తాలు తగ్గించి కేవలం 753 బస్తాలకు డబ్బులు జమ చేసినారు. 47 బస్తాలు అంటే 18 క్వింటాళ్ళ 80 కిలోలు, అంటే రూ.35,494 నష్టం. ఇట్లా అన్ని జిల్లాల్లో లారీకి 20 నుండి 30 వేల రూపాయల వరకు రైతులకు నష్టం జరుగుతుంది. ఇంత జరుగుతున్నా మిల్లర్ల దోపిడీని ఎవరూ అడ్డుకోవడం లేదు. సగటున, క్వింటాలుకు 5 కిలోలు కడ్తా చూస్తే లక్ష క్వింటాళ్లకు 5000 క్వింటాళ్ల కడ్తా తీసుకుంటున్నారు. దీని విలువ మద్దతు ధరతో లెక్కిస్తే రూ.94,40,000 అవుతుంది. పౌరసరఫరాల శాఖ వారు ఇప్పటివరకు కొన్నది 54 లక్షల క్వింటాళ్లు. ఈ విధంగా లెక్కిస్తే, దాదాపు రూ.510కోట్లు కడ్తా పేరు మీద జరిగిన దోపిడి. మొత్తం కొనాల్సింది ఒక కోటి 20 వేల క్వింటాళ్లు. అంటే దాదాపు రూ.1,000 కోట్లు కడ్తా పేరు మీద దోపిడి. మరి ఇన్ని వందల కోట్ల అవినీతి సివిల్ సప్లయి చైర్మనుకు తెలియకుండానే జరుగుతుందా? ఇందులో భాగస్వాములు ఎవరెవరు? ఎవరెవరి జేబుల్లోకి ఎంతెంత పోతుంది? ఈ మొత్తం వ్యవహారం మీద హైకోర్టు జడ్జితో విచారణ జరపాలి.

# మరో ప్యాకేజీ దిశగా అడుగులు

కరోనా సెకండ్‌వేవ్ దెబ్బ నుంచి ఎకానమీని గట్టెక్కించేందుకు మరో స్టిములస్? ప్యాకేజీ రెడీ అవుతోంది.లోకల్? లాక్?డౌన్లతో గ్రోత్? పడిపోతుందనే భయాలుండటంతో ఇంకో కొత్త ప్యాకేజీ తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. టూరిజం, ఏవియేషన్?, హాస్పిటాలిటీ ఇండస్ట్రీలు, చిన్న, మీడియం కంపెనీలను కాపాడేందుకు ప్రపోజల్స్?ను ఫైనాన్స్? మినిస్ట్రీ రెడీ చేస్తోంది. ప్రపోజల్స్?పై ఇంకా చర్చలు జరుగుతున్నాయని సీనియర్? ఆఫీసర్లు చెబుతున్నారు. ఈ డిస్కషన్స్? ఇటీవలే మొదలయ్యాయని, ప్రకటన ఎప్పుడు చెయ్యాలనేది ఇంకా ఖరారు కాలేదని వారు పేర్కొంటున్నారు. కరోనా సెకండ్?వేవ్? ఇండియా ఎకానమీని గట్టిగానే దెబ్బకొట్టింది. కేసుల సంఖ్య భారీగా ఉండటంతో ఆయా రాష్ట్రాలలో లోకల్? లాక్?డౌన్లు విధించారు. దీంతో చాలా ఎకనమిక్? యాక్టివిటీస్? నిలిచిపోయాయి. మార్చి నెలలో సెకండ్? వేవ్? వచ్చినప్పటి నుంచి ప్రయాణాలపై ఆంక్షలు వచ్చాయి. గతంలోలాగా ఈసారి దేశమంతటా లాక్?డౌన్?ను పెట్టలేదు. కానీ, కేసులు రోజుకి 2 లక్షలకి చేరడంతో లోకల్?గానే రాష్ట్ర ప్రభుత్వాలు లాక్?డౌన్లను అమలు చేస్తున్నాయి. పారిశ్రామిక యాక్టివిటీస్? ఎక్కువగా ఉండే రాష్ట్రాలలో కూడా లాక్?డౌన్లు విధించారు. వైరస్? వ్యాప్తిని అడ్డుకునేందుకే ఈ లాక్?డౌన్లు తప్పనిసరయ్యాయి.ఏప్రిల్? 1 నుంచి మొదలయిన కొత్త ఫైనాన్షియల్? ఇయర్? కోసం గతంలో ఇచ్చిన గ్రోత్? అంచనాలను అన్నింటినీ ఇప్పుడు మారుస్తున్నారు. బహుశా ఈ ఏడాది రెండంకెల గ్రోత్? రావడం కష్టసాధ్యమేనని ఎనలిస్టులు చెబుతున్నారు. నిరుద్యోగం పెరగడంతోపాటు, సేవింగ్స్? తగ్గిపోతున్నాయని, కన్జంషన్? కూడా అనుకున్నంతగా ఊపందుకోవడం లేదని వారంటున్నారు. ఈ ఫైనాన్షియల్? ఇయర్లో ఇండియా 12.5 శాతం గ్రోత్? సాధిస్తుందని ఇంతకు ముందు ఇంటర్నేషనల్? మానిటరీ ఫండ్? (ఐఎంఎఫ్?) అంచనా వేసింది. ఈ అంచనాలను జులై నెలలో మరోసారి ఐఎంఎఫ్? రివ్యూ చేయనుంది. మన రిజర్వ్? బ్యాంకు మాత్రం ప్రస్తుత ఫైనాన్షియల్? ఇయర్లో గ్రోత్? రేటు10.5 శాతంగా ఉంటుందని అంచనా వేస్తోంది.ఎకానమీ పుంజుకోవడానికి ఏదైనా చేయడానికి తగినంత వెసులుబాటు ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఎకానమిస్టులు అంటున్నారు. రిజర్వ్? బ్యాంకు నుంచి సుమారు లక్ష కోట్ల రూపాయల డివిడెండ్? గవర్నమెంట్?కు వస్తోంది. అయినా, ఆర్థికపరమైన వెసులుబాటు కష్టమేనని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పన్ను మినహాయింపులతోనే కొత్త స్టిములస్? ప్యాకేజ్? ఉండొచ్చని నిర్మల్? బంగ్? ఈక్విటీస్? ఎకానమిస్ట్? తెరెసా జాన్? చెప్పారు. ఆర్?బీఐ తాజాగా ఇచ్చిన డివిడెండ్?తో కొంత వెసులుబాటు కలిగినా, భారీగా ప్యాకేజీ ఇవ్వడం కేంద్ర ప్రభుత్వానికి కష్టమేనని ఆయన అన్నారు. దాంతో, ఎడిషినల్? గ్యారంటీలు, పన్ను మినహాయింపులు, డిమాండ్? పెంచే చర్యలు వంటివి మాత్రమే ప్రకటించే ఛాన్స్? ఉందని పేర్కొన్నారు. ఇవన్నీ చేయాలన్నా ప్రభుత్వం మీద పెద్ద భారమే పడుతుందని చెప్పారు. కరోనా వైరస్? కేసులు తగ్గు ముఖం పట్టాక, ఎకానమీని మళ్లీ గ్రోత్? బాట పట్టించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదే ఉంటుంది. ఎకానమీని ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు ఫైనాన్స్? మినిస్టర్? నిర్మలా సీతారామన్? ఇటీవలే వెల్లడించారు. ఎకానమిస్టులతో స్టిములస్? ప్యాకేజీపై డిస్కషన్స్?ను కూడా నిర్వహించారని సీనియర్? ఆఫీసర్లు చెబుతున్నారు. బడ్జెట్లో చెప్పిన ఖర్చుకు కట్టుబడి ఉంటూనే, హెల్త్? సర్వీసెస్?, ఫుడ్? సబ్సిడీలపై ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేసే అవకాశాలున్నాయి.ఆసియాలోనే టాప్? పెర్?ఫార్మర్?గా మన రూపాయి ఇటీవల ఎమర్జ్? అయింది. మరోవైపు మన స్టాక్? మార్కెట్లు కూడా ఫిబ్రవరిలోని ఆల్? టైమ్? హై వైపు మళ్లీ దూసుకెళున్నాయి. ఇదే టైములో ప్రభుత్వం స్టిములస్? ప్రపోజల్స్?ను రెడీ చేస్తుండటం గమనార్హం. ఎకానమీలో ఖర్చు పెరిగేందుకు ఈ ఏడాది ఏప్రిల్?లోనే కొన్ని రూల్స్?ను ఫైనాన్స్? మినిస్ట్రీ ఈజీ చేసింది. క్యాపిటల్? ఎక్స్?పెండిచర్? కోసం ముందుగా అనుమతులు తీసుకోవక్కర్లేదని ఇతర మంత్రిత్వ శాఖలకు చెప్పింది. లాక్?డౌన్లతో ఇబ్బందులపాలయిన వలస కార్మికులకు నెలకు అయిదు కిలోల ఉచిత ఫుడ్? గ్రెయిన్స్?ను అందించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. సెకండ్? వేవ్?తో ఈ వలస కార్మికులు సిటీల నుంచి సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. ఏదేమైనప్పటికీ, లిబరల్?గా ప్యాకేజీలు ప్రకటించే అవకాశం ఫైనాన్స్? మినిస్టర్?కు లేదని ఎనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు లోన్ల రీపేమెంట్? రూల్స్? మార్చాలని దెబ్బ తిన్న రంగాల నుంచి రిజర్వ్? బ్యాంకుపై వత్తిడి పెరుగుతోంది.

# బంధాలను దూరంచేస్తూ భయపెడుతున్న కరోనా!



సమాజంలో కుల,మతాలకతీతంగా, ఆస్తులు,అంతస్తులకు విరుద్ధంగా,ఎవరెలా బ్రతికిన " కాకిపిల్ల కాకికి ముద్దు" అన్నట్లుగా, ఎవరికి వారు,వారికి ఉన్నరీతిలో వారిపిల్లలను అల్లారుముద్దుగా పెంచుకుంటూ,ప్రేమ,ఆప్యాయతలు పంచుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.కుటుంబంలో ఎవరికి ఏమైనా,అందరికయినట్లు భావించి ఎంతో మనోవేదనకు గురవుతారన్న విషయం అందరికీ తెలిసిందే,అలాగే అన్ని కుటుంబాల్లో జరిగే సంగతే !కానీ కరోన సెకండ్ వేవ్ వచ్చిన్నప్పటినుండి ఒకవ్యక్తికి పాజిటివ్ వచ్చిన కేవలం మూడురోజుల్లో ఎంతడబ్బు ఖర్చుపెట్టినా సైతం ప్రాణాలను కాపాడుకోలేక పోతున్నారు.

ఇక్కడ దురదృష్టకరమైన విషయం ఏమిటంటే మన రక్తసంబంధీకులకు కరోనా బారినపడి మరణిస్తే కనీసం ముట్టుకునే అవకాశాలు లేవు,మీదపడి తనివితీరా ఏడిచే అవకాశాలు అంతకంటే లేవు.ఇంకా కొందరు దావకానలో కరోనా బారినపడి చనిపోతే,బిల్లు కట్టే స్తోమతలేక, శవాన్ని సైతం అక్కడే వదిలేసి వస్తున్నారు. డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వని కొందరు వ్యక్తులు దావకానకయిన బిల్లులు చెల్లించి, అంబులెన్స్ ద్వారా శవాన్ని ఇంటికి చేర్చి ప్రైవేట్ వ్యక్తులచే ఖననం చేస్తున్నారు. ఈ తతంగం అంతా చూస్తుంటే సమాజంలో ఏంజరుగుతుందో అంతుబట్టకుండా పోతుంది.ఇలాంటి క్లిష్టతర పరిస్థితులలో ఏలాంటి శుభకార్యా లకు నోచుకోకుండా భౌతికదూరాలను పాటిస్తూ,సమస్య సద్దుమనేంత వరకు కొంత సహనంతో వేచిచూడకతప్పదు. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ ఆసుపత్రు లలో పరిస్థితులు ఎలా ఉన్నాయో వివిధ మాధ్యమాల ద్వారా అందరికి తెలుస్తూనే ఉన్నాయి.

కరోనాకు ఎవరు అతీతులు కాదని సాక్ష్యాత్తు మంత్రులు,ఎమ్మెల్యేలకు సోకితే,వారిలో కొందరు తమఇంట్లోనే క్వారంటైన్ అవుతుంటే,మరికొందరు ప్రైవేటు ఆసుపత్రులలో లక్షలు ఖర్చుపెట్టి ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయాలు అందరికి సుపరిచితవే.అలాంటిది సాధారణ పేదప్రజలు ఎలాంటి జాగ్రత్తలు వహించాలో చెప్పకనే చెబుతున్నాయి." చేతులు కాలాక ఆకులు చుట్టుకుంటే ఎలాంటి ప్రతిఫలం ఉండదు''.చిన్న పిల్లలను,వృద్ధులను మరింత జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.దీనికితోడు బ్లాక్ ఫంగస్,వైట్ ఫంగస్ యెల్లో ఫంగస్ ఎన్నోరోగాలు ప్రజలను కలవరపెడుతున్నాయి. రాబోయే రోజుల్లో వర్షాకాలం ఆరంభమై ఈగలు,దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశమున్నది.సాధారణ వ్యాధులతో ఆసుపత్రులకు వెళ్ళిన అక్కడ ఎలాంటి పరిస్థితులు నెలకొనిఉంటాయో అందరికీ తెలిసిన విషయమే.అంతా మంచియే జరుగుతే ఎలాంటి సమస్య ఉత్పన్నం కాదు,కానీ అనుకోకుండా జరగరానిది జరిగితే తట్టుకోలేని విదంగా ఉంటుంది.ఈ మహమ్మారీ ఒకరికి సోకితే అంతటితో సరిపెట్టుకోదు,ఒకరినుండి కుటుంబానికి,కుటుంబం నుండి ఇరుగుపొరుగు వారికీ,వారినుండి గ్రామానికి,అలా వ్యాప్తికి అడ్డుకట్ట వేసేంతవరకు అదుపులేకుండా విస్తరిస్తుంది.

దేశంలో జనసమూహంలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు,డాక్టర్లు, అధికారులు ఏవిదంగా ఈవ్యాధిబారిన పడుతున్నారో చూస్తూనే ఉన్నాము. అయినప్పటికీ తమ ప్రాణాలను తాకట్టు పెట్టి, ప్రభుత్వపరంగా ప్రజలను కాపాడే పనిచేస్తున్నారనడంలో నిజంలేకపోలేదు. అజాగ్రత్త వల్ల ఒక కుటుంబం ఈ వ్యాధిబారినపడి,ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం తీసుకున్నా,ఒకరినొకరు చూసుకోలేక చెల్లాచెదురై మానసికక్షోభను అనుభవించాల్సి వస్తుంది.కావున ఈవైరస్ కనుమరుగయ్యేంత వరకు ఎవరికివారు జాగ్రత్త పడకతప్పని పరిస్థితి దాపురించిందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

మనదగ్గర హైదరాబాద్‌లో ఎక్కువకేసులు నమోదవుతున్నప్పటికీ, కట్టడికి పూనుకోకుంటే క్రమంగా అదివ్యాప్తి చెందితే తీవ్ర గడ్డుపరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా రాష్ట్రంలోనున్న యావత్తు ప్రజానీకం కరోనా ముప్పుబారిన పడకుండా ఉండాలంటే దానికితగిన జాగ్రత్తలు తీసుకువడంలో ఎవరికివారు గట్టిగా పూనుకోని,తెలియనివారికి,అశ్రద్ధ వహించేవారిని మందలిస్తూ,సర్దిచెబుతూ తమప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నించాలి.

**కరోనా నేర్పిన గుణపాఠాలను పరిశీలిస్తే ...**

? ప్రపంచం సర్వనాశనం కావాలంటే అణుబాంబులు,సాంకేతిక,శాస్త్రీయ పరిజ్ఞానం అవసరం లేదు.ఇలాంటి చిన్న సూక్ష్మజీవి వలనకూడా రావచ్చు.

? నిజాయితీగానైనా,అవినీతికి పాల్పడైన ఎంత డబ్బు సంపాదించిన కొన్నిసార్లు మనల్ని కాపాడలేదు.ఇలాంటి చావులువస్తే తనన్నవాళ్ళు కూడా రాలేనిపరిస్థితి.

? కొన్ని దేశాలలో ఇలాంటి విపత్తుకర సందర్భాలలో జాతీయకరణ,స్వామ్యవాదం లాంటి చర్యలు తీసుకుంటే మరికొన్ని దేశాలు ఆదిశలో పయనించలేకపోవడం గమనించడం జరిగింది.

? ఇలాంటి సందర్భంలో ప్రజలకను గుణంగా ఎన్ని హాస్పిటల్స్ ఉండాలి ? ఎంతమంది వైద్య సిబ్బంది అవసరం ? ప్రభుత్వాలు దేనికి ప్రాముఖ్యతనివ్వాలి ? అనే విషయాలను తెలియజేసింది .

? సామాజికసేవ యొక్క ప్రాధాన్యతను చెప్పకనే చెప్పింది .

? ఇలాంటి విపత్తుకర సమస్యల నుండి బయటపడాలంటే ఒక సగటు వ్యక్తి యొక్క బాధ్యతను తెలియజేసింది .

? అభివృద్ధి అనే నెపంతో ప్రభుత్వాలు చేపట్టే చర్యల ఫలితంగా ఎలాంటి సంఘటనలకు కారణమౌతుందో తెలుస్తుంది .

? ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చి ,2011 నాటికే 74 శాతం అక్షరాస్యత ఉంటే,ఇప్పటికది 80 శాతం దాటుతున్న సందర్భంలో సైతం, అల్పసంఖ్యాక వర్గం పాలిస్తూ, ఆధిపత్యం చెలాయిస్తుంటే,అధిక సంఖ్యాక వర్గం ఏమిచేయలేని పరిస్థితి దాపురిస్తుందంటే కారణాలు సైతం కొన్నింటిని అవగతం చేసింది.

? బాధ్యతాయుతంగా నడుచుకునే వ్యక్తులను శిక్షించే అధికారం పోలీసు యంత్రాంగాన్నికుంటే,పేదలు,ధనికుల మధ్య వారుచూపే తారతమ్యం తెలిసేటట్లు చేసింది.

? అభివృద్ధిలో భాగంగా నగరికరణగా వించినప్పటికీ ఇలాంటి విపత్తుకర సమయంలో గ్రామాలలో కొనసాగించే మన ఆచార సాంప్రదాయాల వలన కలిగే లాభాలను ప్రత్యక్షంగా తెలియజేయడమే గాకుండా యావత్తు ప్రపంచానికి ఆదర్శంగా ప్రాయంగా నిలిచి సగటు భారతీయున్ని ఆలోచింపజేసింది.

? విపత్తుకర సందర్భాలలో మనుషులు నమ్మాల్సింది శాస్త్రీయతను అనినొక్కిచెప్పుతూ ,పూజలు ,పురస్కారాలు,స్వామీజీలు ఏమిచేయలేరని నిరూపించింది .

? వాయు,ధ్వని,జల కాలుష్యాలకు గల కారణాలను ప్రత్యక్షంగా తెలియజేస్తూ,తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసింది.

? మానవ సంబంధాలు,సహాయ సహకారాలు చేయడం,కుటుంబంతో గడుపుతే కలిగే ఆనందాలను పరిచయం చేసింది.

? చివరికి మనిషియొక్క ఆలోచన విధానాన్ని విభిన్న కోణాలలో దారితీయడానికి దోహదబడింది.

ఈ వైరస్ మూలంగా ప్రజలు ఎన్నోపాఠాలను నేర్చుకోవడానికి దోహదబడిందని చెప్పవచ్చు .

ముగింపు:

సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండాలంటే ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు పాటుపడుతూ,ఆరోగ్యకర వాతావరణాన్ని ఏర్పర్చుకుంటూ తమ జీవనాన్ని కొనసాగించడానికి పూనుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ,దానికి తగినచర్యలు తీసుకుంటూ,అదేవిదంగా అధికసంఖ్యలో ప్రజలు ఈముప్పకు గురయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగానే తీసుకుంటూ,ఈ విపత్తుకర సమయం నుండి ప్రజల ప్రాణాలను కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.అదేవిదంగా గత రెండు సంవత్సరాల నుండి ఆర్థికభారంతో అతలాకుతలం అవుతున్న ప్రజలగురించి సహృదయంతో ఆలోచించి, ఆదుకోవడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేయాలనీ ఆశిద్దాం .

**డా.పోలం సైదులు ముదిరాజ్,**
**9441930361**

# డబుల్ బెడ్రూమ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

### హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్

**జగిత్యాల మే 29 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల మండలం అంతర్గాం గ్రామంలో నిర్మిస్తున్న డబల్ బెడ్రూమ్ ఇండ్లవద్ద డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్గాం గ్రామంలో 100 ఇండ్లు నిర్మిస్తున్నామని ఇప్పటికే 28 ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని మిగతా పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కాస్త అలస్యమైందని తెలిపారు. గ్రామసభ నిర్వహించి 50 శాతం దళితులకు మిగతావి అన్ని వర్గాల పేదలకు ఇస్తామన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం 15 ఆర్థిక సంగం జడ్పీ నిధుల నుంచి 13 లక్షలు మంజూరు చేసిన జడ్పి చైర్ పర్సన్ కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. జడ్పి చైర్ పర్సన్ వసంతసురేశ్ మాట్లాడుతూ తనకు అత్యధిక మెజార్టీ అందించిన అంతర్గాం గ్రామాన్ని మర్చిపోలేనని నిరుపేదల ఆత్మగౌరవ ప్రతీక డబుల్ బెడ్రూమ్ ఇండ్లని కరోనా కారణంగా కాస్త ఆలస్యమైనా ఇండ్లు లేని ప్రతి పేదవారికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎవరూ అధైర్యపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనగిరి నారాయణ ఎంపీటీసీ బుపెల్లి శ్రీనివాస్ ఉప సర్పంచ్ నోముల శేఖర్ రెడ్డి నక్కల రవీందర్ రెడ్డి ఎంపీటీసి మహేష్ డిఈ మీలిందు ఏఈ రాజమల్లయ్య ఎంపీడీఓ రాజేశ్వరి కొట్టాల మల్లారెడ్డి ఆదిరెడ్డి బగ్గీ శ్రీనివాస్ గౌడ్ ఎరవేని సాయి లోక శేఖర్ రెడ్డి రాజిరెడ్డి పడిగేల స్వామిరెడ్డి చెన్నవేని సురేష్ పాల్గొన్నారు.



## కోవిడ్ బాధితులకు రోజు వారి ఆరోగ్య తనిఖీ



**మధిర, ప్రజాపాలన ప్రతినిధి :** 29వ మధిర మండలం వారంరోజుల క్రితం మండల పరిధిలో వివిధ గ్రామా ల్లో ప్రారంభం ఐన డి ఐసొలేషన్ సెంటర్స్ నందు ఎమ్మార్వో డి సైధులు ఎంపీడీఓ విజయభాస్కరరెడ్డి సూచనలు మేరకు పీహెచ్‌సీ మాటూరుపేట డా వెంకటేష్ పీహెచ్‌సీ దెందుకూరు డా పుష్పలత ఆధ్వర్యంలో వివిధ పారామెడికల్ బృందాల వారీగా ఐసొలేషన్ లో ఉన్న కోవిడ్ బాధితులకు ఏరోజుకు ఆరోజు పల్స్ ఆక్సీ మీటర్స్ ద్వారా బ్రీతింగ్ లెవెల్స్ చెకింగ్ ధర్మల్ మీటర్ తో జ్వరాలు పరీక్షలు చేస్తున్నారు. ఆక్సిజన్ లెవల్ నార్మల్ కంటే తక్కువ ఉన్న ఒకరిద్దరినీ గవర్నమెంట్ కోవిడ్ కేర్ మధిరకు డాక్టర్ సలహా మేరకు రిఫర్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం పరివేక్షణ రాజరావు, భాస్కర్ రావు, లంకా కొండయ్య, మరియరాణి, కాంతలీల, సుభాషిణి గారు జిపి సెక్రెటరీ లు మానిటరింగ్ చేస్తున్నారు. జిపి సర్పంచ్ ఎంపీటీసీ లు మల్టీపర్పస్ వర్కర్స్ ద్వారా సేవలు అందించగా, ఆరోగ్య సిబ్బంది లు ఆశ లు షిఫ్ట్ వైస్ గా ఎడతెరిపి లేకుండా విధులు నిర్వహించడం జరుగుతుంది. భారతి, మరియరాణి, సత్యవాణి, శోభా నాగమణి, సుజాత, సరస్వతి,చెల్లా ప్రసన్న రాజ్యలక్ష్మి విధులు నిర్వహించడం జరుగుతుంది.

## జిల్లాలో పకడ్బందీగా లాక్డౌన్ ఆంక్షలు అమలు

– ఎస్పీ సింధూశర్మ



జగిత్యాల, మే 29 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద ఆకస్మికంగా జిల్లా ఎస్పీ సింధూశర్మ తనిఖీలు చేపట్టారు. అనవసరంగా రోడ్లపైకి వచ్చిన మొత్తం 1242 వాహనాలు సీజ్ కేసులు నమోదు చేశామని జిల్లాలో లాక్డౌన్ పకడ్బందీగా అమలవుతుందని అందుకు ప్రజలందరూ సహకరిస్తున్నారని జిల్లా అడ్మిన్ ఎస్పీ కె. సురేష్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పకడ్బందీగా పోలీస్ బందోబస్తుతో లాక్ డౌన్ కఠినంగా ఆమలు చేసేల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సీజ్ చేసిన వాహనాలను లాక్డౌన్ ముగిసిన తర్వాతనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లాక్డౌన్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆక్ట్ ప్రకారం 5537 కేసులు నమోదు చేయడం జరిగిందని మాస్కులు సరిగ్గా ధరించని వారిపై 4038 కేసులు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ వెంకట రమణ ఏఆర్ డీఎస్పీ ప్రతాప్ టౌన్ ఇన్స్పెక్టర్ జయేష్ రెడ్డి ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన శ్రీలతను ఘనంగా సన్మానించిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల, మే 29 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో గతంలో డిప్యూటీ సీఈఓగా విధులు నిర్వహించిన శ్రీలతరెడ్డి బదిలీపై కరీంనగర్ వెళ్లారు. ఆమెను శనివారం రోజున జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్యాక్ సంధ్యారాణి ఎంపీడీవోలు మరియు జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ కేంద్రాలను పరిశీలించిన ప్రజా ప్రతినిధులు



**జగిత్యాల, మే 29 (ప్రజాపాలన ప్రతినిధి:** జగిత్యాల పట్టణం పురాణిపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న కోవిడ్ –19 వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించి వ్యాక్సినేషన్ కరేక్రమాన్ని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి పరిశీలించారు. కోవిడ్ వ్యాక్సిన్ పై ప్రజలు అపోహాలు పెట్టుకోవద్దని ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ తప్పకుండ వేయించుకోవాలని కోవిడ్ వ్యాక్సిన్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లే గంగసాగర్ జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం

### గానుగ నూనె తయారీ కేంద్రన్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజాయ్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల, మే 29 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కట్టె గానుగ ద్వారా నూనె ఉత్పత్తి చేసే కేంద్రాన్ని ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని 2018 నుండి మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని శ్రీనిధి బ్యాంకుల ద్వారా లోన్లు ఇస్తూ ఆర్థికంగా ఎదగడానికి కట్టె గానుగ ద్వారా స్వచ్ఛమైన నూనె తయారుచేసే యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం శ్రీనిధి ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును మహిళా సంఘ సభ్యులకు అందజేశారు. జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని సహజ బ్రాండ్ పేరుతో ఇప్పటికే జిల్లాలో అమ్మకాలు చేపట్టడం అభినందనీయమని గతంలో అంతర్గాంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పసుపు ప్యాకింగ్ యూనిట్ ప్రారంభిస్తున్నామని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో జిల్లాలోని మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్ సర్పంచ్ చెరకు జాన్ బాలముకుందాం ఆత్మ చైర్మన్ రాజరెడ్డి ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు మహేష్ ఐకేపీ ఏపీఎం గంగాధర్ జనార్దన్ గర్వందుల గంగన్న ఐకేపీ మహిళ సభ్యులు సత్తవ్వ మమత లత తదితరులు పాల్గొన్నారు.

## బీరుపూర్‌లో రైతు ఆగ్రోస్ కేంద్రం ప్రారంభం



**బీరుపూర్, మే 29 (ప్రజాపాలన ప్రతినిధి):** బీరుపూర్ మండల కేంద్రంలోని రైతు ఆగ్రోస్ సెంటర్ ను ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల విత్తనాలు ప్రభుత్వం గుర్తించిన ధరలకు లభిస్తాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పరమేష్ జిల్లా కేడిసిసి డైరెక్టర్ ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు జిల్లా రైతుబంధు సమితి మెంబర్ కోలుముల రమణ సర్పంచులు యేసుదాసు మహిపాల్ రెడ్డి పర్వతం రమేష్ రిక్కల ప్రభాకర్ వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ నాయకులు పుదూరి సుధాకర్ హరీష్ రాము తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు ప్రభుత్వం ఆదుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా ప్రతినిధి :** శనివారం లాక్ డౌన్ లో నిరుపేదలకు నిత్యవసర సరుకులు మరియు ఇంటికి 7500 రూపాయలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి... కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు ఎస్ కె మజార్ పాషా( బబ్లూ) నిర్వహించిన కార్యక్రమములో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ ఎవరి స్వలాభం వారు చూసుకునే ఈ రోజుల్లో లో మన సొంత డబ్బులతో కాంగ్రెస్ పార్టీ అధినేత ఆదేశాను సారం పేద వర్గాలకు ఈ విధంగా సేవ చేయడం బబ్లు ను అభినందిస్తూ ప్రభుత్వాలు చేతులెత్తేసి పేదలకు కరోనా మహమ్మారి తో లాక్ డౌన్ లో తీవ్ర ఇబ్బందులకు లోనవుతూ రెక్కాడితే నొక్కాడని కడు పేదలను కడుపు నింప వలసిన కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరి స్థాయిలో వారు కరోనా మహమ్మారి వారికి, రోగులకు సేవలు అందిస్తు, వివిధ వర్గాల వారికి అన్ని సహకారం అందిస్తూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలలో మనోధైర్యం కల్పించి పస్తులు ఉండే పేద వర్గాల వారికి రేషన్ కార్డు ఉన్నా లేకున్నా వారికి నిత్యవసర వస్తువులు ఉచితంగా, మరియు రోజువారి కూలి చేసుకుని జీవనం కొనసాగించే ప్రతి ఇంటికి 7500 రూపాయలు, అదేవిధంగా కరోనా మహమ్మారి వల్ల ప్రాణాలు కోల్పోయిన టువంటి కుటుంబం పిల్లలను ప్రభుత్వం చేయుట ఇయ్యాలని వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ప్రభుత్వ చౌక ధరల డీలర్లకు 11వ నెంబర్ చౌక ధర దుకాణం వద్ద శానిటైజర్ లు, మాస్కులు, హ్యాండ్ వాష్ లు, ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో లికాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పొత్నక్ ప్రమోద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఈరపాక నరసింహా, కైరంకొండ వెంకటేష్, వడిచర్ల కృష్ణ – లక్ష్మి, మైనార్టీ నాయకులు ఎండి కబీర్, ఎండి నజీర్, సిరిపంగ నాగరాజ్, దర్గాయి దేవేందర్, డీలర్లు ఎలుకల రాజయ్య, ఉడుత రమేష్, మామిడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ సభ్యులు ముద్దం ప్రకాష్ మరణం తీరనిలోటు



**జగిత్యాల, మే 29 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల పట్టణానికి చెందిన దళిత నాయకులు జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీరింగ్ ముద్దం ప్రకాష్ మరణం తిరనిలోటని మమ్మల్ని ఎంతో ఆప్యాయతో దగ్గరకు తీసుకుని ఏ సమస్య అయిన ప్రతి పనీలో నేనున్నానం టూ భరోసా ఇచ్చేవారని జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు టి.వి సూర్యం దుమాల రాజ్ కుమార్ మనోవేదన చెందారు. టి.వి సూర్యం మాట్లాడుతూ మంచి మిత్రుడు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరో వైపు దళితుల హక్కుల కొరకు పాటుపడ్డ వ్యక్తని ఆవేదన వ్యక్తం చేశారు. దుమాల రాజ్ కుమార్ మాట్లాడుతూ ముద్దం ప్రకాష్ అన్న వ్యక్తి గతంగా చాల దగ్గర అని నాతో పాటు జిల్లాకు పెద్ద దిక్కును కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. జిల్లాలోని అనేక దళిత సమస్యలపై కలిసి నిత్యం అంబెడ్కర్ గారి ఆలోచన విధానం ఎస్సి ఎస్టీల అభివృద్ధి కొరకు నిరంతరం పాటు పడేవారని ఇప్పటికి ఆయన మరణం నమ్మలేకపోతున్నామని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలుగలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మండలంలో 10 కరోనా పాజిటివ్ కేసులు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం 49 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 10 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**బాలపూర్, ప్రజా పాలన ప్రతినిధి:** కరోనా మహమ్మారి తీవ్రత, లాక్ డౌన్ కారణంగా జిల్లెలగూడాలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మామూలుగా జరుపుకున్నామని ధర్మకర్త పేర్కొన్నారు. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లెల గూడలోని ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పండితుల, అర్చకులతో 26 నుండి 28 వరకు జరిగే బ్రహ్మోత్సవాలు మామూలుగా గుడిలోని పూజారులు ధర్మకర్తల తో జరుపుకుంటున్న వాళు చెప్పారు. శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ ధర్మకర్త బొమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ. మూడు రోజులు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేవి, ఇప్పుడు కరోనా తీవ్రత అధికంగా, అదేవిధంగా లాక్డౌన్ భాగంగా 26 నుండి 28 వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో విశ్వక్వేన పూజ, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురార్పణ, ద్వారా తోరణం ధ్వజ కుంభ రాధన, హోమం, కళ్యాణోత్సవం, అష్టోత్తర శతపట్టాభి షేకం, ఆశీర్వచనం కార్యక్రమాలను ధర్మకర్తల తో బొమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ చేపట్టారునీ అన్నారు. ఈ కార్యక్రమంలో పో రెడ్డి జంగారెడ్డి, మాధురి రమేష్, చింతపట్ల జ్ఞానేశ్వర్ చారి, జాలిగం జంగయ్య, అర్చకులు గోల్లూరి రాఘవాచార్యులు, ముఖ్య అర్చకులు డీ. రామాచార్యులు, వై ఏ గురు రాజారావు, సాంబార్ రాకేష్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ



**కోరుట్ల, మే 29 (ప్రజాపాలన ప్రతినిధి):** కరోనా కష్ట కాలంలో నిరు పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం బీజేపీ కోరుట్ల పట్టణ మాజీ అధ్యక్షులు 11వార్డ్ కౌన్సిలర్ దాసరి సునీత–రాజశేఖర్ నిర్వహిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులైన బాజోజి భాస్కర్, పట్టణ ఐటీ సెల్ సంకు మారుతీ వీరిద్దరి జ్ఞాపకార్థం కారోనా కాలంలో పేద ప్రజలకు నిత్యవసర వస్తువుల కిట్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా 5వార్డ్ అయ్యప్ప గుట్ట లో సొరుపాక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దాసరి రాజశేఖర్ సీనియర్ నాయకులు గిన్నెల అశోక్, బండారి వెంకటి, దామా రాజేష్,కొండబత్తిని అమర్ నాథ్, నాయకులు కదాసి శ్రీమాన్, తైదల ప్రశాంత్, గద్వాల వేణు, మంత్రి శేషికుమార్, కొయ్యడా అనిల్, ముడిగనుపు శ్రీనివాస్, తోటపెల్లి రామకృష్ణ, పొందుర్తి సాయి తేజ, సొరుపక సాయి ప్రణీత, కొయ్యడా పవన్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులు అందరు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలి

- సీనియర్ జర్నలిస్ట్ ఎం.వెంకటయ్య



**పరిగి,29 మే ప్రజా పాలన ప్రతినిధి :** జర్నలిస్టులు అందరు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని వికారాబాద్ జిల్లా దోమ మండల సీనియర్ రిపోర్టర్ మేకల వెంకటయ్య అన్నారు. శనివారం దోమ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో కోవిడ్ వ్యాక్సిన్ తీసుకొన్నారు.ఈ సందర్భంగా కరోనా నిబంధనలలో ఆయా శాఖల అధికారులతో పాటు జర్నలిస్ట్ పాత్ర ఎంతో కీలక మైనదని,కాబట్టి ప్రతి ఒక్కరు వీధి నిర్వహణలో ప్రతి జర్నలిస్ట్ కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు.వ్యాక్సిన్ తీసుకోవడంతో కొంత మేరకు సురక్షితంగా ఉండే అవకాశం ఉందన్నారు.వ్యాక్సిన్ మన ప్రాణాలు కాపాడమే కాకుండా మన కుటుంబనికి కాపాడుకోవాల్సిన వాళ్ళము అవుతామన్నారు. అందుకోరాకు ప్రతి జర్నలిస్ట్ సోదరులు వ్యాక్సిన్ తీసుకోగారాలని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు, నమస్తే తెలంగాణ జోగు నర్సింలు, నవతెలంగాణ. శివభాస్కర్ రెడ్డి, మన తెలంగాణ గిరి, తెలంగాణ కేసరి రమేష్ గౌడ్, నినాదం రాఘవేందర్, సూర్య బద్రి, ప్రజా పాలన అంజి, నిఘా హర్షద్,డీలర్ అనంతసిద్దిరాములు పాల్గొన్నారు.

# వికలాంగుల సేవే విశ్వ మానవ సేవ







**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పోలీస్ శాఖ వారు దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందించాలని ఆలోచన గొప్పదిని పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెద్ద బావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ వారి నైతృత్వంలో వికలాంగులకు 5 కిలోల సన్నబియ్యంతో పాటు నిత్యావసర సరుకులు 150 మందికి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా శనివారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... పోలీస్ శాఖ వారు ప్రజల కోసం ఎల్లప్పుడు రేయింబవళ్ళు రోడ్ల వెంట తిరుగుతూ ప్రజల ప్రాణాలను కాపాడడవే కాక దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందించాలని ఆలోచించడం చాలా గొప్ప విషయమని మీర్ పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి పోలీస్ శాఖ బృందాని అభినందిస్తున్నట్లు ఆమె చెప్పారు. తెల్లవారుజామున రహదారుల పైకి వచ్చి అర్ధరాత్రి ఇంటికి పోతే చిన్న పిల్లలను కూడా దగ్గరికి రానివ్వలేని దృష్టి లో డ్యూటీ చేస్తున్న పోలీసులు, వికలాంగు లకు సేవ చేయాలని ఆలోచన రావడం విశ్వ మానవ సేవ ని అన్నారు. తెలంగాణ పోలీసులంటే ధైర్యవంతులు అని కొనియాడారు. పోలీస్ శాఖ ఏసిపి పురుషోత్తమ రెడ్డి, మహేందర్ రెడ్డి చక్కటి ఆలోచనతో సహాయ సహకారాలు అందించన వారి బృందాన్ని మనస్పూర్తిగా అభినందించారు. కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో అన్ని అవయాలు సరిగా ఉన్న వారే కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో వికలాంగుల గురించి ఆలోచించి వారికి నిత్యవసర సరుకులు ఇస్తున్నందుకు మీర్ పేట్ పోలీస్ శాఖ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ మాట్లాడుతూ.... గత సంవత్సరం లాక్ డౌన్ లో ఆర్థిక పరిస్థితి ఏమంత బాగా లేకపోయినా కుటుంబాలను కాపాడుకున్నారని, ఇప్పటికి ఇరవై రోజులు లాక్ డౌన్ తో అష్ట కష్టాలు పడడం తమ దృష్టికి దృష్టికి వచ్చిందనీ అన్నారు. వనస్థలిపురం ఏసీపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ..... ఇలాంటి దివ్యాంగులకు సేవచేయడం భగవంతుడు తమకు ఇచ్చిన అవకాశం మనీ పోలీసుశాఖ పొందిన గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ పోలీస్ సిబ్బంది డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ ఐ మారయ్య, ఎస్ ఐ ఉదయ భాస్కర్, ఎస్ ఐ వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది, టిఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్ద బావి శోభ ఆనందరెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, ఏనుగు రామ్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, లిక్కి మమతా కృష్ణారెడ్డి, రాళ్ల గూడ సంతోష శ్రీనివాస్ రెడ్డి, మిగతా కార్పొరేషన్ కార్పొరేటర్లు ది బ్యాంక్ సొసైటీ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి,, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

## కోవిడ్ బాధితులకు అన్న దానం



**మధిర, ప్రజా పాలన ప్రతినిధి :** 29వ తేదీ మధిర మండలం కోవిడ్ బాధితులకు అన్న దానం ఈ రోజు మధిర మండలం పీహెచ్‌సీ దెందుకూరు పరధిలో గల దెందుకూరు గ్రామం లోని హైస్కూల్ నందు నడుస్తున్న డి ఐసొలేషన్ సెంటర్ నందు మధిర సత్య సాయి ట్రస్టు వారి సహకారంతో శ్రీ కోనా మోహనరావు గారి బృందం ఆధ్వర్యంలో శనివారం నుండి ఉచితంగా భోజనం ఏర్పాటు కార్యక్రమం సర్పంచ్ కోట విజయశాంతి వెంకటకృష్ణ దంపతులు ద్వారా ప్రారంభించారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన సత్యసాయి ట్రస్ట్ వారికి అభినందనలు తెలియజేసి నారు. సాయి ట్రస్ట్ సభ్యులు పామాలపాటి సత్య నారాయణ, జిపి సిబ్బంది సెక్రటరీ స్రవంతి,దోర్నాల కృష్ణ, నాగేష్,రామారావు,ఏఎన్ఎం నాగమణి ఆశ లు పాల్గొన్నారు.

# నేడు ఆర్టీసీ కార్మికులకు కరోనా వ్యాక్సిన్ టీకాలు

### జిల్లా వ్యాప్తంగా ఐదు బస్సు డిపోలలో వ్యాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు

### ఉప్పల్ డిపోలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శ్వేతా మహంతి



**మేడిపల్లి, మే29 (ప్రజాపాలన ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు కరోనా స్పెషల్ డ్రైవ్లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని టీఎస్ ఆర్టీసీ కార్మికులైన డిపో మేనేజర్లు, కంట్రోలర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీలో పని చేసే మెకానిక్లు, ఇతర సిబ్బందికి ఆదివారం నుంచి కరోనా వ్యాక్సిన్లు వేయనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి తెలిపారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ ఉప్పల్లోని ఆర్టీసీ డిపోను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ విడతల వారీగా కరోనా టీకాలు అందచేస్తోందని ఈ విషయంలో ఎలాంటి అపోహాలు, ఆందోళనలు చెందాల్సిన అవసరంలేదన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు అన్ని శాఖల వారికి టీకాలు వేస్తారన్నారు. ఆర్టీసీ కార్మికులకు కరోనా వ్యాక్సిన్ టీకాలు వేసేందుకు ఐదు వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో కూకట్పల్లి బస్ స్టేషన్, ఉప్పల్ బస్డిపో, మేడ్చల్ బస్ డిపో, కుషాయిగూడ బస్డిపో, మియాపూర్-2 బస్డిపోలలో ఆర్టీసీ అధికారులతో పాటు సిబ్బందికి కరోనా వ్యాక్సిన్ సెంటర్లు ఏర్పాటు చేసినందున ఆయా ప్రాంతాలకు అందుబాటులో ఉన్న దగ్గరకు వెళ్ళి ఆర్టీసీ సిబ్బంది వ్యాక్సిన్వేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి కరోనా వ్యాక్సిన్ వేయనున్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ శ్వేతా మహంతి ఆర్టీసీ అధికారులు, వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరికీ కరోనా వ్యాక్సిన్ అందేలా ఆయా డిపోల్లో ఎంత మంది ఉన్నారనే వివరాలను తెలుసుకొని టీకాలు ఇచ్చేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా కలెక్టర్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు, ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యాంసన్, డీఎంహెచ్వో డాక్టర్ మల్లికార్జున్రావు, డిపో మేనేజర్ వెంకట్ రెడ్డి ,మండల ప్రత్యేకాధికారి, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి.మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | మధిర రూరల్ | 7793953443 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## నామ సేవా సమితి ఆధ్వర్యంలో శానిటైజర్ పంపిణీ







**మధిర ప్రజా పాలన ప్రతినిధి :** 29వ తేదీమధిర మున్సిపాలిటీ పరిధిటీ.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గారి సూచన మేరకు నామ సేవా సమితి ఆధ్వర్యంలో లాక్ డౌన్ సమయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి 5 లీటర్స్ శానిటైజర్ క్యాన్స్ అందించడం జరిగింది.అందులో భాగంగా మధిర ఎమ్మార్వోకి, మధిర టౌన్ ఎస్ఐకి అలానే దేశినేనిపాలెం చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం సిబ్బందికి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు గారు, రంగిశెట్టి కోటేశ్వరరావు, నామ సేవా సమితి మధిరఅసెంబ్లీ ఇంచార్జి తాళ్లూరి హరీష్ బాబుతదితరులు పాల్గొన్నారు.

## శానిటైజర్, మాస్కులు అందజేత



**మధిర, ప్రజాపాలన ప్రతినిధి :** 29వ తేదీ మధిర మండలంఈరోజు తొండల గోపవరం పంచాయితీ గ్రామ కాంగ్రెస్ కమిటి నాయకులు, మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యం లో మధిర మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ గారి చేతుల మీదగా మధిర టౌన్ యస్ఐ సతీష్ కుమార్‌కి శానిటైజర్, ఫేస్ మాస్కలను అందించటం జరిగింది. కరోన కారణంగా ఫ్రంట్ లైన్ వారి యర్స్‌గా గొప్ప సేవలు అందిస్తున్న పోలీసువారు చెక్ పోస్టు ఏర్పాటు చేసి బందోబస్తు చేస్తున్నారు. అటువంటి సమయంలో శానిటీజర్ మాస్క్ లు ఉపయోగపడతాయని ఎస్ఐకి అందించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి తొండల గోపవరం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ తొర్లపాడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల సాంబయ్య కాంగ్రెస్స్ నాయకులు షేక్ కన్నం సాహేబ్ కాసిబోయిన శ్రీనివాసరావు కాసిబోయిన లక్ష్మణ్ ,శేషు, ఐలపొగు దాసు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగిలించిన నేరస్థులకు రిమాండ్






**బాలపూర్, ప్రజాపాలనప్రతినిధి :** జల్సాలకు అలవాటు పడి సులభంగా పైకం సంపాదించాలని మోటర్ సైకిల్ ను దొంగిలించిన ఇద్దరు పాత నేరస్తులను మీర్ పేట్ పోలీసు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. రంగారెడ్డి జిల్లా రాచకొండ కమిషనరేట్ పరిధిలో మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తో కలిసి వనస్థలిపురం ఏసీపి పురుషోత్తం రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. పోలీసుల కథనం ప్రకారం గా గుంటూరు ఇస్రాయిల్ పేటకు చెందిన 1 మహమ్మద్ వాజిద్ ఖాన్ (30) సికింద్రాబాద్ లోని ముషీరాబాద్ కు చెందిన వ్యక్తి ని గుర్తించారు. గతంలో పాత కేసులు దాదాపు 16 వరకు ఉన్నాయని తెలిపారు. ఎన్టీఆర్ నగర్లో అద్దె ఇంట్లో ఉంటూ కొత్తపేట లో ఫ్రూట్ బిజినెస్ చేస్తూ ఉండేవారు, ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన జాకీ ఖాన్ (20) ఆక్: యున్ ఎంప్లాయ్ గా పనిచేస్తూ ఉండేవారు. పాత కేసులు ఐదు ఉన్నట్లు తెలిపారు. వాజిత్ ఖాన్ కు, జాకీ ఖాన్ కు జైలలో ఇద్దరికీ పరిచయం ఏర్పడి, జైలు నుంచి రిలీజ్ అయి బయటికి వచ్చిన తర్వాత (బుల్లెట్ బైక్స్) రాయల్ ఎన్ఫిల్డ్ బైక్స్ తాళం తీయడం లో నైపుణ్యం కలిగిన వారు, రాచకొండ పరిధి లో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్లు మీర్ పేట్, సరూర్ నగర్, చైతన్యపురి, వనస్థలిపురం, ఉప్పల్, మేడిపల్లి, హయత్ నగర్, లో ఇంటిదగ్గర వెహికిల్స్ ఆపిన ఉన్నటువంటి 7 రాయల్ ఎన్ఫిలెడ్ బైక్స్ , 4 బజాజ్ పల్సర్ బైక్స్ ,2 ఫ్యాషన్ ప్రో బైక్స్, దొంగిలించారు.మీర్ పేట్ పోలీస్ సిబ్బంది చాకచక్యంగా లాక్డౌన్ సమయంలో కూడా మోటర్ బైక్ లను దొంగిలించిన దొంగలను టెక్నికల్ ఎవిడెన్స్ తో హస్తినాపురం తెలంగాణ ఎక్స్ రోడ్ దగ్గర దొంగలు ఉన్నారని సమాచారం మేరకు మీర్ పేట ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సైలు , క్రైమ్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వారిని విచారించగా ఒప్పుకున్నారు. మీర్పేట్ పోలీస్ సిబ్బంది నీ రాచకొండ సి పి మహేష్ భగవత్, డీసీపీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారునీ అన్నారు. 13 బైక్లను స్వాధీనపరచుకొని నేరస్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారునీ వనస్థలిపురం ఏసీపి పురుషోత్తం రెడ్డి తెలిపారు.

## ఆటో డ్రైవర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి



**పరిగి,29 మే ప్రజా పాలన ప్రతినిధి :** కరోనా కష్టకాలంలో ఆర్థిక వ్యవస్థలన్నీ అతలాకుతలమయ్యాయని ఉపాధి లేక, చేతిలో డబ్బులేక ఇబ్బందులు పడుతున్న డ్రైవర్లకు ప్రభుత్వం చేయుతనివ్వాలని వికారాబాద్ జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ మెంబర్ జనాగం వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ సమయంలో ఆటో డ్రైవర్స్ ఎదు ర్కుంటున్న కష్టాలను ఆడిగితెలుసుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడు తూ తెలంగాణలో సుమారు 4,41,224 ఆటోలు ఉన్నాయని లాక్ డౌన్ కారణంగా వారి జీవనోపాధి కోల్పోయి ఆర్థికంగా చితికి పోయారని అన్నా రు. కుటుంబ పోషణకూడా భారంగా మారిందని అన్నారు.వాహనాలకు గిరాకీ లేకపోవడం మరోవైపు వాహన ఫైనాన్స్ వేధింపులు ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వారికి ఆసరాగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరోనా విజృంభణ,లాక్ డౌన్ నేపథ్యంలో ఉపాధి కోల్పోయి ఇబ్బందులెదు ర్కొంటున్న ఆటో డ్రైవర్ల ఆర్థిక తోడ్పాటు ఆయా రాష్టాలు(ఆంద్రప్రదేశ్, తమిళనాడు, న్యూఢిల్లీ,) ఆర్థిక సహాయం అందజేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# బిసి నోట్‌బుక్

# ప్రాథమిక హక్కులతో సరిపడనివి, అపవాదమైనవి చట్టములు



1) భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుండి అమలు ప్రారంభమైంది. అందువల్ల భారత రాజ్యాంగంలోని అంశాలకు భిన్నమైన, వ్యతిరేకమైన శాసనాలు అంతదాకా ఉన్నవి ఏవీ చెల్లనేరవు. ప్రాథమిక హక్కులకు భంగకరమైన నిబంధనలు ఉన్నయెడల ఆ మేరకు ఆ శాసనాలు చెల్లవు.

2) ఇకముందు కూడా ఈ పార్ట్‌లో ధృవపరిచిన, సంక్రమింపచేయబడిన ప్రాథమిక హక్కులను కుదించు, హరించువేయు లేక ఉపసంహరించు విధంగా చట్టాలను రాజ్యం, ప్రభుత్వం చేయరాదు. ఒక శాసనంలో ఏదైనా ఒక భాగం ఈ క్లాజుకు విరుద్ధంగా ఉన్నట్లయితే ఆ భాగం చెల్లదు.

3) సందర్భానుసారంగా ప్రత్యేక అర్థం ధ్వనించని యెడల ఈ ఆర్టికల్‌కు సంబంధించి -

ఎ) ఈ ఆర్టికల్‌లో చట్టం అనగా ఆర్డినెన్స్, ఆర్డర్ (ఉత్తర్వు) బై-లా, రూలు, రెగ్యులేషన్, నోటిఫికేషన్, శాసనసభ సంతరించుకున్న ఆచార సంప్రదాయా లన్నీ 'శాసనం'గానే పరిగణించబడతాయి.

బి) ఈ రాజ్యాంగం అమలులోకి రాకపూర్వం భారత భూభాగంలోని శాసనసభ, లేక మరేదైనా చట్టసభ అథారిటీ ఇచ్చే రూపొందించబడే అప్పటివరకు రద్దుకాబడని శాసనాలన్నీ అమలులో ఉన్న శాసనాలుగా పరిగణించబడతాయి. (ఈ సందర్భంలో అటువంటి శాసనాలు పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ ఏ మాత్రం ఆచరణలో లేకపోయినా, లేక కొన్ని ప్రాంతాలలో ఆచరణలో లేకపోయినా అది అప్రస్తుతం).

4) 368 ఆర్టికల్ కింద రాజ్యాంగాన్ని సవరించుటకు ఈ ఆర్టికల్ అడ్డు రాదు. (ఈ నాల్గవ క్లాజు, భారత రాజ్యాంగం 34వ సవరణ ద్వారా 1974లో అదనంగా చేర్చబడింది. 34వ రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూలు సవరించబడింది. 7-9-1974 నుండి ఈ రాజ్యాంగ సవరణ అమలులోకి వచ్చింది.

**వివరణ:**

ప్రాథమిక హక్కుల రక్షణలో 13వ ప్రకరణ (ఆర్టికల్) ఎంతో ప్రముఖమైనది. రాజ్యాంగానికి వ్యతిరేకమైన శాసనాలను కొట్టివేసే అధికారాన్ని ఈ ప్రకరణ న్యాయస్థానాలకు కలుగజేస్తుంది. ఈ ప్రకరణలో రెండు ముఖ్యాంశాలున్నాయి. "రాజ్యాంగం అమలులోనికి రాక ముందున్న ఏ చట్టాలైనా ప్రాథమిక హక్కులకు అనుగుణంగా లేకపోతే అవి చెల్లవు" అని 13(1) ఆర్టికల్ పేర్కొంటుంది. "ప్రాథమిక హక్కులకు భంగపరిచే ఏ చట్టాన్ని కూడా రాజ్యం చేయరాదని, ఒకవేళ చేసినా ఆ చట్టం చెల్లదని 13(2) ప్రకరణ పేర్కొంటుంది. ఆర్డినెన్సులు, ఉత్తర్వులు, ఉపశాసనాలు, నిబంధనలు మొదలగు అంశాలను చట్టాలుగా భావించవచ్చునని 13(3) ఆర్టికల్ పేర్కొంటుంది.

అయితే, "చట్టం" అనే ఈ రాజ్యాంగ పదం అనేక వ్యాఖ్యానాలకు గురయింది. ఈ కారణంగా 13(4) ప్రకరణలో 368 ప్రకరణ ద్వారా జరిగే రాజ్యాంగ సవరణ "చట్టం" పరిధిలో రాదని 1971లో ఆమోదించిన 24వ సవరణ పేర్కొంటుంది. కానీ కేశవానంద భారతి కేసు (1973) తీర్పు ప్రకారం పార్లమెంట్‌కి ప్రాథమిక హక్కులను సవరించే అధికారం ఉన్నప్పటికీ, ఆ సవరణ రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా ఉండరాదని తీర్పు చెప్పడం జరిగింది.

### భారత రాజ్యాంగం ఆర్టికల్ 14

**చట్టం ముందు అందరూ సమానులే:**

భారత భూభాగ పరిధిలో చట్టం ముందు అందరూ సమానులే. చట్టం నుండి ప్రజలందరికీ సమాన రక్షణ లభిస్తుంది. పౌరులకు గల ఈ హక్కును ప్రభుత్వం ఏ పౌరునికీ నిరాకరించరాదు. (State shall not deny to any person equality before law or the equal protection of laws with in the territory of India).

**వివరణ:** ప్రాథమిక హక్కులకు సంబంధించి 12, 13, 14, 15, 16, 19, 21, 31బి, 46 ఆర్టికల్స్ 9వ షెడ్యూల్ అత్యంత ముఖ్యమైనవి. ఈ ఆర్టికల్స్ చట్ట సమానత్వానికి, సమాన హక్కులకు సంబంధించినవి. ఒక రకంగా ఈ ఆర్టికల్స్ పరస్పర పూరకాలు, అవిభాజ్యాలు, విద్యాలయాలలో రిజర్వేషన్లు, ఉద్యోగాలలో రిజర్వేషన్లు, ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, వివిధ రకాల ఒప్పందాలు, కాంట్రాక్టులు, రాష్ట్రాల మధ్య వివక్షత, బొగ్గు క్షేత్రాలు, సహజ వనరుల కేటాయింపు, నదీ జలాల పంపిణీ తదితర అసంఖ్యాకమైన అంశాలు ఈ మూడు ఆర్టికల్స్ పరిధిలోకి వస్తాయి. శాసన దృష్టిలో సమానత్వం, శాసనాల ద్వారా సమానత్వ రక్షణ అనే రెండు విధాలుగా ఈ ఆర్టికల్స్ ప్రాధాన్యత సాధించుకున్నాయి.

అందువలన ప్రాథమిక హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించే చాలా తీర్పులలో ఈ మూడు ఆర్టికల్స్ ప్రస్తావన ఉంటుంది. 15(4), 16(4) ఆర్టికల్స్, 31బి, 46 ఆర్టికల్, 9వ షెడ్యూల్‌లో చేర్చబడిన రిజర్వేషన్స్ ఆర్టికల్స్ అన్నీ నిజానికి ఆర్టికల్ 3, ఆర్టికల్ 4లో భాగంగా చేర్చబడాల్సినవి.

ఆర్టికల్ 2 మరియు 3లో రాష్ట్రాల ఏర్పాటు, సరిహద్దుల మార్పులు మొదలైనవి ఉన్నాయి. దేశమంటే, రాష్ట్రమంటే సరిహద్దులు అని ఈ ఆర్టికల్స్ ద్వారా అర్థం వస్తుంది. దేశమంటే మట్టికాదు, దేశమంటే మనుషులు. అందువల్ల ఆయా సామాజిక వర్గాలకు దేశ సరిహద్దుల వలె, రాష్ట్ర సరిహద్దులవలె, రాష్ట్ర సరిహద్దుల మార్పులు, చేర్పులవలె వీటి గురించి చేసే శాసనాలు, చట్టాలు రాజ్యాంగ సవరణలుగా భావించకూడదు. అవి రాజ్యాంగంలో భాగంగా భావించాలి. అప్పుడే దేశమంటే ప్రజలు అని పూర్తి అర్థం వస్తుంది. అందువల్ల ఆయా సామాజిక వర్గాల పొందికలో, అసమానతలు, వివక్ష, అస్పృశ్యత మొదలైనవి తొలగించి అందరికి స్వేచ్ఛా, సమానత్వం, ఆత్మగౌరవం, అందరికి పని చేసే హక్కుతో సహా అన్ని రంగాల్లో ఎదిగే హక్కులు, చేపట్టాల్సిన ఆయా సామాజిక వర్గాలకు, వృత్తులకు, నైపుణ్యాలకు, దేశ, రాష్ట్ర సరిహద్దులవలె సరిహద్దులను, రక్షణలను కల్పించినట్లు అవుతుంది.

అప్పుడు 15(4), 16(4), 31బి, 46వ ఆర్టికల్స్, 9వ షెడ్యూల్‌లో చేర్చిన రిజర్వేషన్ మొదలైన అంశాలు రాజ్యాంగ సవరణలుగా పరిగణించబడవు. రాజ్యాంగంలో భాగమవుతాయి. అందుకు విశేషమైన అధ్యయనం, శాంతియుతంగా చర్చించే బీసీ, ఎస్సీ, ఎస్టీల మేధావులు, రాజ్యాంగ నిపుణులు, ఎదిగిరావాలి.

రాజ్యాంగంలోని 14, 15, 16, 17, 18, 19, 21, 46 ఆర్టికల్స్ చట్ట సమానత్వానికి, సమానత్వం సాధించడానికి సంబంధించినవి. చట్ట సమానత్వాన్ని రూల్ ఆఫ్ లా అంటారు. అంటే చట్టంముందు ఎవరూ అధికులు కారు. చట్టపరమైన అంశాలు అందరికీ సమానంగా ఉంటాయి. అయితే ఆర్థికంగాను, సామాజికంగా, భౌగోళికంగా, విద్యాపరంగా, దేహదారుఢ్య పరంగా, రాజకీయంగా అసమానతలున్న చారిత్రక పరిణామాల నుండి అనేక రాజ్యాలు, ప్రాంతాలు కలిసి విభిన్న పరిపాలనా వ్యవస్థలో ఉన్న దశ నుండి ఒకే ఒక రీతిలో ఉండే సామాజిక వ్యవస్థకు, భారత రాజ్యాంగ వ్యవస్థకు అనుసంధానం చేసి అందులో భాగం చేయబడ్డాయి. వికలాంగులు గుడ్డివాళ్ళు, పహిల్వాన్లు, బలవంతులు, స్త్రీలు, పురుషులు అందరూ కలిసి ఒకే గోదాలో కలిసి జీవించడం, పోట్లాడుకోవడం, గెలుచుకోవడం అనే పద్ధతి సరియైంది కాదు.

రాజ్యాంగంలో బలహీనులకు, వెనుకబడిన వర్గాలకు, షెడ్యూల్ కులాలకు, షెడ్యూల్ తెగలకు, మైనారిటీలకు, భాషా మైనారిటీలకు, బాలలకు, మహిళలలకు, ప్రత్యేక అవకాశాలు, రక్షణలు కల్పించబడ్డాయి. వీటిని బలవంతులు ప్రతిభ పేరిట, మెరిట్ పేరిట వ్యతిరేకిస్తూ ఇవి స్వేచ్ఛా సమానత్వానికి, సమాన అవకాశాలకు భిన్నమైనవని వాదిస్తూ న్యాయస్థానాల్లో విజయాలు సాధిస్తున్నారు. న్యాయస్థానాల్లో ఆయా సామాజిక వర్గాల ప్రతినిధులు కాకుండా, కొన్ని సామాజిక వర్గాల వారే ఉండడం వల్ల వారి దృష్టి కోణం కూడా వారికి అనుకూలంగా కొనసాగుతూ వచ్చింది.

సామాజిక న్యాయం అనేది బలవంతుల నుండి బలహీనులకు రక్షణ కల్పించడం కోసం. ఎదిగించడం కోసం, సమాన అవకాశాలు అందించడం కోసం. బుద్ధునికి పూర్వం నుండి గణతెగల, జనపదాల రాజ్యాల నుండి కూడా సామాజిక న్యాయం అనేది బలవంతులనుండి బలహీనులను, అశక్తులను, పిల్లలను, మహిళలను కాపాడి రక్షించడానికి వారికి అవకాశాలు కల్పించడానికి కృషి చేశారు. రాజును తండ్రి అని పిలవడం జరిగింది. అంటే రాజు ప్రజలకు తండ్రిగా అన్ని సమకూర్చి అందర్ని ఎదిగించే కృషి చేయాలని దాని భావన. అది ఒక గొప్ప ఆదర్శం. ఈ ఆదర్శం ఆచరించేవారు ఆచరించారు. ఆచరించనివాళ్ళు మనుస్మృతిని, నారద స్మృతిని, వర్ణాధిక్య వ్యవస్థను, కుల వ్యవస్థ అంతరాలను తదనుగుణంగా శిక్షల్లో, అవకాశాల్లో వివక్షను, అంతరాలను కొనసాగించారు. వర్ణ, కుల వ్యవస్థలు నిరంతర వివక్షకు, అసమానతలకు గురి చేస్తూ వచ్చాయి.

బౌద్ధం అందరికి సమానత్వాన్ని ప్రబోధించింది. సమ్రాట్ అశోకుడు ప్రపంచంలో మొట్టమొదటిసారిగా భారత ఉప ఖండంలో గొప్ప సామ్రాజ్యాన్ని నిర్మించడానికి బౌద్ధంలోని సమానత్వం, సమాన అవకాశాలు అనేవే ప్రాతిపదికగా పని చేశాయి.

మెరిట్ పేరిట, ప్రతిభ పేరిట అవకాశాలు ఇవ్వాలని కోరడం అనే కొత్త రూపంలో ఉన్నదేమిటి? బలవంతులు, శక్తివంతులు అన్ని అవకాశాలు తమకే ఉండాలని కోరడమే తప్ప వేరుకాదు. మెరిట్, ప్రతిభ అనేవి ఆయా రంగాల్లో బలవంతులకు సంబంధించిన అంశాలు.

శతాబ్దాలుగా సమస్థ సంపదలను, ఉత్పత్తులను సృష్టించింది శూద్రులే. ప్రకృతి వనరులను, ఖనిజాలను, వెలికితీసి, కత్తులు, కటార్లు, నగలు, నాణేలు, కోటలు, దుర్గాలు, బట్టలు, పంటలు, ఇనుము, వెండి, బంగారం, ఇత్తడి, రాగి మొదలైనవన్నీ వెలికి తీసి నాణ్యమైనవిగా తయారు చేసి ఈ సమాజాన్ని సుసంపన్నం చేసింది శూద్రులే. శూద్రులు సృష్టించిన సంపద అపారమైనది.

సంపదను కొల్లగొట్టడానికి శతాబ్దాలుగా అనేక ప్రాంతాలనుండి భారత ఉపఖండంలోకి దాడులు, దండయాత్రలు, వలసలు సాగాయి. తరతరాలుగా తరలించుకుపోయినా తరగని సంపద శూద్రులు సృష్టించారు. ఒక్క కేరళలోని అనంతపద్మనాభ స్వామి ఆలయంలోగల సంపద నేటికీ గమనిస్తే అది ఎంత గొప్ప సంపదో తెలుస్తుంది. అలా సోమనాథ దేవాలయం వంటి వందలాది దేవాలయాల్లో రాజుల ధనాగారాల్లో గుళ్ళు, గోపురాల నిర్మాణాల్లో, యుద్ధాల్లో తరలిన సంపద అంతా శూద్రుల సృష్టే. అందువల్ల ప్రతిభ, మెరిట్ ప్రాతిపదికగా తరతరాల నైపుణ్యాలకు వారసులైన ఆయా సామాజిక వర్గాలైన శూద్రులకు నేటి మొత్తం పారిశ్రామిక రంగం చెందాలి. అప్పుడు ప్రతిభ గురించి, మెరిట్ గురించి నిజమైన అర్థం ఏర్పడుతుంది.

సామాజిక న్యాయం, భారత రాజ్యాంగం బలవంతులనుండి బలహీనులను రక్షించడానికి అనేక రక్షణలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటినే ప్రతిభ, మెరిట్, సమాన అవకాశాలకు విరుద్ధం అనే పేరిట వ్యతిరేకిస్తూ న్యాయ స్థానాలకు వెళ్ళడం జరుగుతున్నది. అనగా బలవంతుల రాజ్యం గెలవాలని కోరుకుంటున్నారు. బలవంతుల రాజ్యమే గనక అవసరమైతే అది చరిత్ర వెనక్కి మళ్ళించినట్టవుతుంది. అప్పుడు దేశ సరిహద్దుల్లో రక్షణకోసం ప్రత్యేక యంత్రాంగం అక్కరలేదు. ప్రతి ఒక్కరు దేశ రక్షణ కోసం కొంతకాలం సరిహద్దులపై పని చేయాలి. నిజానికి దేశ సరిహద్దులు ఎందుకు? ఎవరికి బలం ఉంటే వాళ్ళు ఆక్రమిస్తారు, ఏలుతారు. అలా ఆయుధాలు కలిగినవారు ఆధిపత్యం చెలాయిస్తారు. అందువల్ల రాజ్యం ఏ కాలంలోనైనా సామాజిక న్యాయం కోసం, బలహీనులకోసం, బలహీనుల రక్షణ కోసం కృషి చేయాల్సి ఉంటుంది. వారి అభివృద్ధి వికాసమే ఆయా సమాజాల తీరు తెన్నులను తెలుపుతాయి. ఎంతమేరకు బలహీనవర్గాలు ఎదుగుతాయో అంతమేరకు ఆ సమాజం ఎదుగుతున్నదని అర్థం.

ఏ కులం గొప్పది కాదు, ఏ కులం చిన్నది కాదు. అన్ని కులాలు సమానమే. జన్మనా జాయతే శూద్ర అని అంటారు. పుట్టుకతో అందరూ శూద్రులే. కుల వివక్షను భారత రాజ్యాంగం నిషేధించింది. అయినా సాహిత్యం, సంస్కృతి, పురాణ ఇతిహాసాలు, కళలు, సామెతలు, నుడికారాలు, భాష, వ్యాకరణ, రూపంలో కుల వివక్ష, కుల అంతరాలు ప్రచారం చేయబడుతున్నాయి. భారత రాజ్యాంగ ఆదర్శాలకు వ్యతిరేకంగా సాగుతున్న వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామికీకరించాల్సిన అవసరం ఉంది.

స్వేచ్ఛ అనేది సమూహంలో ఇతరుల అంగీకారం మేరకు లభించేది. పరస్పర సహకారం, సహృదయత, స్వేచ్ఛా సమానత్వం, పరోపకారం అనుసరించి స్వేచ్ఛ, పరిధి, పరిమితి ఉంటుంది. ప్రకృతిలోని ఏకాంతంలో స్వేచ్ఛ చాలా ఎక్కువ.

సమాజంలో ఇతరుల స్వేచ్ఛను, హక్కులను, ఆత్మ గౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, సమానత్వాన్ని కించపరిచే, అవమాన పరిచే, అడ్డగించే వాటిని స్వేచ్ఛ అని అనలేం. దాన్ని స్వేచ్ఛ పేరిట ఆధిపత్యవాదం, అణచివేత కొనసాగించడం. స్వేచ్ఛకు, ప్రతిభ, మెరిట్ మధ్య ఒక సంబంధం ఉంది.

రిజర్వేషన్లు వ్యతిరేకిస్తూ, ప్రతిభ, మెరిట్ గురించి మాట్లాడేదంతా స్వేచ్ఛగా, హక్కుగా చెప్తుంటారు. నిజానికి అది మెజారిటీ ప్రజలపై ఆధిపత్యవాదం, అణచివేతకు సంబంధించినది. స్వేచ్ఛ, హక్కులు, ప్రతిభ, సమాన అవకాశాలకు భిన్నమైనదని, రిజర్వేషన్లను, రిజర్వేషన్ సామాజిక వర్గాలు కల్పించే హక్కులను వ్యతిరేకించేవారు సమాజ పరిణామ క్రమంలో అన్ని తమకే చెందాలని కోరే వ్యక్తిగత స్వేచ్ఛావాదులు.

వ్యక్తిగత స్వేచ్ఛ అనేది ఎక్కడా, ఎప్పుడూ సాధ్యం కాదు. సమాజంలో భాగంగా ఇతర సామాజిక వర్గాలు, మనుషుల మధ్య వారి అంగీకారం మేరకు, ఆమోదం మేరకు, స్వేచ్ఛ, హక్కులు, అవకాశాలు కొనసాగుతాయి. అందువల్ల వ్యక్తిగత స్వార్థాన్ని సమాన హక్కులు, స్వేచ్ఛ పేరిట ప్రచారం చేసి స్వార్థపర వర్గాల ప్రచారాన్ని పూర్వపక్షం చేస్తూ, మానసిక పరివర్తన జరగడానికి చేయాల్సిన కృషి ఎంతో ఉంది.

ఒక గిరిజనుడికి 20 వేల ర్యాంకుతో మెడిసిన్ సీటు వచ్చింది. 2 వేల ర్యాంకు వచ్చిన వారికి సీటు రాలేదు. దీన్ని ఏ కోణంలో చూడాలి? గిరిజనులు ఎంత వెనుకబడి ఉన్నారో, వారిలో నైపుణ్యాలను, విద్యను, విద్యా ప్రమాణాలను ఎంతగా పెంచాల్సి ఉందో అనే సానుకూల దృష్టితో ఆలోచించి, పథకాలు ప్రవేశపెట్టి, వారు కూడా రెండువేల లోపు ర్యాంకు దాకా చేరుకునేట్టు చేసినప్పుడే నిజంగా వారి అభివృద్ధి కోసం కృషి చేసినట్టు. ఇలా ఆలోచించకుండా నాకు రాలేదు. వారికి వచ్చింది అని విమర్శించడం వ్యక్తిగత స్వార్థంలో భాగం.

ప్రతి సామాజిక వర్గానికి, కులానికి ప్రాతినిధ్యం, అవకాశం జనాభా దామాషా మేరకు ప్రతిపాదించి అమలు జరిపితే అన్ని ప్రాంతాలకు, కులాలకు, వర్గాలకు సంబంధించిన వారికి అవకాశాలు అందుతాయి. తద్వారా ఆయా సామాజిక వర్గాల్లో, కులాల్లో ఒక స్ఫూర్తి, ఉత్తేజంతోపాటు వారి ప్రాతినిధ్యం పెరుగుతుంది. తద్వారా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో, ఆచరణలోకి వస్తుంది. ముస్లింలు ఇండియాలోకి ప్రవేశించక ముందు దేశమంతటా హిందూ మతం పేరిట అనేక మతాలు కొనసాగాయి. జైనం, బౌద్ధం, కాపాలికం, శాక్తేయం, శైవం, వైష్ణవం, అజీవకం మొదలైన వాటితోపాటు వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ బ్రాహ్మణీయ వ్యవస్థ మతాలుగా, రాజ్యాంగాలుగా, సంస్కృతిగా, పౌర, నేర, శిక్షాస్మృతులు కొనసాగుతూ వచ్చాయి.

వర్ణ, కుల వ్యవస్థ బాధితులు అణచివేయ బడినవారు ఇస్లాం స్వీకరించారు. కాలక్రమంలో క్రైస్తవ పాలకులు రావడంతో క్రైస్తవం స్వీకరించారు. అలా దేశంలో ఇస్లాం, క్రైస్తవం విస్తరించడానికి హిందూ మతం పేరిట సాగిన వర్ణ, కుల వ్యవస్థలను సమర్థిస్తూ సాగించిన శిక్షాస్మృతులు, అణచివేతలు, అవమానాలు ప్రధాన కారణం. రాజుల మతాన్ని ప్రజలు స్వీకరించడం అశోకుని కాలం నుంచి కొనసాగుతున్నదే.

భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు, ఆశయాలు, మార్గదర్శకాలకు భిన్నంగా సమస్థ, వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, భాష, మత, వివక్షతలను ప్రేరేపించే, ఉద్దేశించే, వివక్ష, అస్పృశ్యత, కులాంతరాలు మొదలైనవాటిని సమర్థించే ప్రాచీన సాహిత్యం గానీ, సిద్ధాంతాలు గానీ, మతాలుగానీ, మత విశ్వాసాలు గానీ, భారత రాజ్యాంగం మౌలిక లక్ష్యాలకు వ్యతిరేకమైనవి.

సంప్రదాయం, కళలు, సంగీతం, పురాణ ఇతిహాసాలు, మత బోధనలు, మత విశ్వాసాలు పేరిట భారత రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేకంగా నిత్యం బోధనలు, ప్రచారాలు సాహిత్య సృష్టి సాగుతూనే ఉన్నది. దీన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే ఏ కులం గొప్పది కాదు, ఏ కులం చిన్నది కాదు. అన్ని కులాలు సమానమే.

వర్ణ కుల వ్యవస్థల అంతరాలు, వివక్షలు ఎట్టి పరిస్థితిలోనూ ప్రచారం చేయడానికి వీలులేదు అని బలంగా చెప్పినట్లవుతుంది. అందువల్ల ఇందుకోసం శాంతియుత పద్ధతుల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ లక్ష్యాలను, అందుకు వ్యతిరేకంగా ఉన్న విశ్వాసాలను గుర్తుచేసి తొలగించుకొని ప్రజాస్వామికంగా మారాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం అవసరం. అందుకు అనువుగా ఆయా విశ్వాసాల్లో, మతాల్లో, సంస్కరణలు కూడా అవసరమవుతాయి. అలాంటి సంస్కరణలు బుద్ధుడు, మహావీరుడు, అశోకుడు, కబీర్, గురునానక్ షిరిడీ సాయిబాబా, మహాత్మా జ్యోతిబా పూలే, డా॥ బి.ఆర్. అంబేడ్కర్ దాకా ఎందరో సంస్కర్తలు ఎన్నో విషయాలను ప్రచారం చేశారు. వాటిని సమున్నతంగా ముందుకు తీసుకురావడం ద్వారా ప్రజలను అందరూ సమానమే అనే భావన స్థిరపర్చడం జరుగుతుంది. అందుకు వైజ్ఞానిక, శాస్త్రీయ అంశాలు, ప్రేమ, కరుణ, శాంతియుత సహజీవనం వంటివి ఎంతో ఉపయోగ పడతాయి.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## కరోనా వ్యాక్సినేషన్ కేంద్రాలను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి

**మేడిపల్లి, మే29 (ప్రజాపాలన ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కరోనా స్పెషల్ డ్రైవ్లో భాగంగా సూపర్ స్ప్రెడర్లయిన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని జర్నలిస్టులు, ఫొటో గ్రాఫర్లు, రేషన్ డీలర్లు, పెట్రోల్బంకులు, గ్యాస్ డెలివరీ సిబ్బందికి రెండు రోజుల పాటు (శుక్ర, శనివారాల్లో) ఏర్పాటు చేసిన కరోనా వ్యాక్సినేషన్ విజయవంతమైందని జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి అన్నారు. శనివారం ఉప్పల్ నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందితో పాటు ఫెర్టిలైజర్ దుకాణాలు, పురుగు మందులతో పాటు సూపర్ స్ప్రెడర్లయిన వారికి వ్యాక్సినేషన్ టీకాలు అందచేస్తున్న తీరును అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బంది విధులకు హాజరయ్యారా లేదా అధికారుల పర్యవేక్షణపై అక్కడి సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టీకా కోసం నమోదు చేసుకున్న వారి వివరాలను పరిశీలించారు ఈ కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియలో పాల్గొనే



సిబ్బంది తప్పకుండా విధులకు హాజరు కావాలని ఆమె సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యాక్సినేషన్ కేంద్రం వద్ద తప్పనిసరిగా కొవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రతి నిత్యం ప్రజలతో సత్సంబంధాలు ఉండే జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లకు వారి కోసం ప్రత్యేకంగా వ్యాక్సినేషన్ వేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా వారికి వచ్చిన వెంటనే వ్యాక్సిన్ టీకాలు వేయాలని కలెక్టర్ డాక్టర్లు, వైద్య సిబ్బందికి కలెక్టర్ శ్వేతా మహంతి సూచించారు. జిల్లాలోని అన్ని వ్యాక్సినేషన్ కేంద్రాల్లో వ్యాక్సినేషన్ విషయంలో జర్నలిస్టులకు ముందుగా టీకాలు అందించాలని ఈ విషయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిందిగా కలెక్టర్ వైద్యాధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం ఎలా జరుగుతుంది, ఇప్పటి వరకు ఎంత మంది వ్యాక్సిన్ వేయించుకున్నారు అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు కేంద్రాల వద్ద తాగునీరు తదితర సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో 19 సెంటర్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. అలాగే టీకాలు వేసుకున్న వారు వైద్యుల సూచనలు తప్పకుండా పాటించాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరోనా వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతమైందని ఈ విషయంలో అందరూ సహకరించారని కలెక్టర్ శ్వేతా మహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యాంసన్ (లోకల్ బాడీస్), డీఎంహెచ్వో డాక్టర్ మల్లికార్జునరావు, మండల ప్రత్యేకాధికారి, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**మేడిపల్లి, మే29 (ప్రజాపాలన ప్రతినిధి) :** కరోనా వైరస్ వ్యాప్తి రెండవ దశలో విజృంభిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ సందర్భంగా జూనియర్ న్యాయవాదులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో న్యాయవాదులను ఆదుకోవడానికి తన వంతు భాద్యతగా మేడిపల్లిలోని ఎస్ఆర్బి లా ఛాంబర్ కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది,రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీ రమేశ్ కుమార్ బొడ్డు జూనియర్ న్యాయవాదులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. న్యాయవాదులు వొట్టికుట్టి అంజయ్య గౌడ్, మంచర్ల విష్ణు వర్ధన్, సతీష్ గ్యారా, కొండ్రానపల్లి గిరిబాబు, పోలె విష్ణు,ఏ పి. రాము, స్వప్న, జ్యోతి, లక్ష్మి, మిత్రులు పాల్గొన్నారు.



# మెగాస్టార్ రీమేక్ మూవీకి ఆసక్తికరమైన టైటిల్..?



తెలుగు చిత్రపరిశ్రమలో మెగాస్టార్ మూవీస్ రూట్ వేరనే సంగతి తెలిసిందే. అందుకే మెగాస్టార్ సినిమాలకు ఉండే క్రేజ్ కూడా అదే రేంజిలో ఉంటుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి – టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ఆచార్య సినిమా చేస్తున్నాడు. ఇదివరకే మెగా అభిమానులకు ఆచార్య టీజర్ రిలీజ్ చేసి ట్రీట్ ఇచ్చారు. అదేవిధంగా ఆచార్య మూవీని మే 13న విడుదల చేయనున్నట్లు కూడా ప్రకటించేసారు. కానీ ప్రస్తుతం కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తుండటంతో సినిమా షూటింగ్ నిలిచిపోయి వాయిదా పడింది. ఎప్పుడు లాక్డౌన్ ముగిసి షూటింగ్ ప్రారంభం అవుతుందో అంటూ మెగాఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ మెగాస్టార్ నటించబోయే తదుపరి సినిమా గురించి ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చలు నడుస్తున్నాయి. మెగాస్టార్ ఆచార్య తర్వాత లూసిఫర్ రీమేక్ సినిమాలో నటించనున్నాడు. నామమాత్రంగా ఇప్పటికి లూసిఫర్ అనే టైటిల్ కంటిన్యూ అవుతోంది. తర్వాత మార్చుతారో లేదో తెలియదు. ఈ సినిమా ఒరిజినల్ మాత్రం మలయాళంలో తెరకెక్కింది. అయితే ఈ రీమేక్ సినిమాకు తమిళ దర్శకుడు మోహన్ రాజా దర్శకత్వం వహించనున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించాడు చిరు. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు కూడా పూర్తి చేసినట్లు తెలుస్తుంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభం చేసే ఆలోచనలో ఉన్నట్లు టాక్. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ గురించి వార్తలొస్తున్నాయి. నిజానికి ఒరిజినల్ లూసిఫర్ లో హీరోయిన్ లేదు. మెగాస్టార్ చిరు డిమాండ్ మేరకు హీరోయిన్ క్యారెక్టర్ డిజైన్ చేసాడట డైరెక్టర్. ఒకవేళ హీరోయిన్ క్యారెక్టర్ ఉన్నా ఎంత నిడివితో ఉంటుంది. పాటల వరకే అంకితం అవుతుందా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ ఈ సినిమాలో హీరోయిన్ లేదనేది తాజా వార్త. కానీ అసలు లూసిఫర్ గురించి ఏ వార్తలు కూడా బయటికి రానివ్వలేదు మేకర్స్. ఇదిలా ఉండగా.. ఈ సినిమా టైటిల్ గురించి ప్రస్తుతం ఇండస్ట్రీలో పలు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం లూసిఫర్ సినిమాకు 'కింగ్ మేకర్' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరి ఈ విషయాలన్నీటిపై క్లారిటీ రావాలంటే మేకర్స్ ఆఫీసియల్ గా ప్రకటించే వరకు వెయిట్ చేయాల్సిందే.

# ఆర్.ఆర్.ఆర్' రికార్డులను 'వీరమల్లు' బ్రేక్ చేస్తాడంటున్న పవన్ ఫ్యాన్స్..!




తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన దర్శకుడు రాజమౌళి. వెండితెరపై 'బాహుబలి' వంటి విజువల్ వండర్స్ క్రియేట్ చేసిన దర్శధీరుడు.. సినిమా సినిమాకి తన క్రేజ్ని విస్తరించుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ – రామ్ చరణ్ లను హీరోలుగా పెట్టి "ఆర్.ఆర్.ఆర్" అనే భారీ మల్టీ స్టారర్ తెరకెక్కిస్తున్నాడు. యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమా.. ఇండియన్ ఇండస్ట్రీలోనే భారీ ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిన చిత్రంగా నిలిచింది. అయితే ఇప్పుడు జక్కన్న ప్రతిష్టాత్మక చిత్రానికి పవన్ కళ్యాణ్ సినిమానే అంటున్నారు పవర్ స్టార్ అభిమానులు. పవన్ సినిమాలకు సంబంధించిన విషయాలతో ఆయన ఫ్యాన్స్ సోషల్ మీడియాలో హంగామా చేస్తుంటారు. ఈ క్రమంలో ఇతర హీరోలతో పోటీ పడుతూ పీకే సినిమాలను నేషనల్ వైడ్ ట్రెండ్ చేస్తుంటారు. అలాంటి అభిమానులు ఇప్పుడు ఏకంగా జక్కన్న చెక్కుతున్న 'ఆర్ఆర్ఆర్' సినిమాతో పోటీ పెట్టుకుంటున్నారు. ట్విట్టర్ లో పవన్ సినిమాను ట్రిపుల్ ఆర్ తో కంపేర్ చేస్తూ పోస్టులు పెడుతున్నారు. జక్కన్న ఎంత మంది స్టార్ హీరోలతో వచ్చినా.. ఎన్ని రికార్డులు క్రియేట్ చేసినా.. వాటిని పవన్ 'హరి హర వీరమల్లు' సినిమాతో బ్రేక్ చేస్తాడని కామెంట్స్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'హరి హర వీరమల్లు' అనే హిస్టారికల్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి జోనర్ లో పవన్ ఫస్ట్ టైం నటిస్తున్నారు. ఆయన కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో ఈ సినిమా రూపొందుతోంది. 'వీరమల్లు' చిత్రం విడుదలైన తర్వాత ఇండస్ట్రీలో సరికొత్త రికార్డులను క్రియేట్ చేయడం ఖాయమని పవన్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నారు. గతంలో రాజమౌళి సినిమా రికార్డులను పవన్ బ్రేక్ చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. 'మగధీర' ఇండస్ట్రీ రికార్డును 'అత్తా రింటికి దారేది' క్రాస్ చేయడాన్ని ప్రస్తావిస్తున్నారు. మరి పవన్ ఫ్యాన్స్ కోరుకుంటున్నట్లు మరోసారి జక్కన్న సినిమా రికార్డులను పవన్ బీట్ చేస్తారేమో చూడాలి.

# ఆర్ఆర్ఆర్ లో పాతికేళ్లు గుర్తుండేలా ఓ పాట



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి సినిమా అంటే ఓ రేంజ్ ఉంటుంది. అలాంటి సినిమాల్లో ఏదైనా ప్రత్యేకమైన ఎలిమెంట్ పై ఆయన మరింత ప్రత్యేక శ్రద్ధ పెడితే ఇంకా ఏమైనా ఉందా.. అది కొన్ని సంవత్సరాల పాటు అలా గుర్తుండి పోయేలా ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఈ సినిమాలో కూడా ఒక పాటను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని మరీ జక్కన్న తెరకెక్కించ బోతున్నాడట. ఆ పాట కోసం జక్కన్న తీసుకుంటున్న జాగ్రత్తలు పెడుతున్న శ్రద్ధ ఈమధ్య కాలంలో ఏ సినిమాలోని పాటకు పెట్టలేదని అంటున్నారు. ఇటీవలే విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ సినిమాలోని ఫైట్స్ చూస్తుంటే కన్నీరు వస్తాయంటూ అంచనాలు పీక్స్ కు వెళ్లేలా వ్యాఖ్యలు చేశాడు. ఫైట్స్ మాత్రమే కాకుండా పాటలు కూడా ఈ సినిమాలో చాలా ప్రత్యేకంగా ఉంటాయని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో ఇద్దరు హీరోల మీద ఒక పాట ఉంటుందట. ఆ పాటను జక్కన్న షూటింగ్ చివర్లో ప్లాన్ చేశాడు. ఆ పాట పూర్తి చేసి గుమ్మడి కాయ కొట్టబోతున్నారు. చివర్లో ఆ పాటను చాలా అద్భుతంగా చిత్రీకరించేందుకు జక్కన్న ప్లాన్ చేశాడట. ఆర్ఆర్ఆర్ సినిమాలో ఇద్దరు హీరోలతో వచ్చే ఆ పాట పాతికేళ్ల పాటు గుర్తుండి పోయేలా ఉంటుందని.. జక్కన్న సినిమా పాట అన్నట్లుగా ఒక ట్రెండ్ సెట్ చేస్తుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. భారీ సెట్టింగ్ తో పాటు విజువల్ ఎఫెక్ట్స్.. క్రౌడ్.. టెక్నికల్ వ్యాల్యూ ఇలా ప్రతి దాంట్లో కూడా భారీతనం కనిపించేలా జక్కన్న ఆ పాటను చిత్రీకరిస్తాడని తెలుస్తోంది. మొత్తానికి ఆ పాట కోసమే మళ్లీ సినిమా చూడాలనిపించేలా ఉంటుందని అంటున్నారు.

# 'బింబిసార'గా నందమూరి హీరో రిస్క్ చేస్తున్నాడా..?



ప్రస్తుతం సక్సెస్ బాటలో లేని నందమూరి హీరోలలో కళ్యాణ్ రామ్ ఒకరు. కొంతకాలంగా వరుస ఫ్లాప్ మూవీస్ ఎదుర్కొంటున్నాడు. గతంలో పటాస్ 118 సినిమాలతో హిట్స్ పడినప్పటికి.. అంతకు ముందు ఆ తర్వాత చేసిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరుస్తూ వచ్చాయి. కళ్యాణ్ రామ్ చివరిగా నటించిన 'ఎంత మంచి వాడవురా' సినిమా కూడా ఫ్లాప్ గా కావడం నిరాశపరిచే విషయం. ప్రస్తుతం కళ్యాణ్ రామ్ ఖచ్చితంగా హిట్టు కొట్టాల్సిన ఆలోచనలో ఉన్నాడు. అందుకోసం ఈ లాక్డౌన్ లో పలు స్టోరీ లైన్స్ విని నచ్చిన సినిమాలను లైనప్ చేస్తున్నాడు. లాక్డౌన్లో కొంత మంది దర్శకుల కథలను విన్నాడట. ఇకపై తదుపరి సినిమాల విషయంలో కళ్యాణ్ రామ్ జాగ్రత్తపడుతున్నాడు. ఇటీవలే రాజేంద్ర అనే డెబ్యూ డైరెక్టర్ స్టోరీని ఓకే చేసాడు కళ్యాణ్ రామ్. ఈ సినిమాలో కళ్యాణ్ మూడు పాత్రలలో కనిపిస్తాడని ఇండస్ట్రీ టాక్. కళ్యాణ్ రామ్ ఇదివరకు ద్విపాత్రభినయం చేసాడు కానీ త్రిపాత్రభినయం చేయడం ఇదే మొదటిసారి అవుతుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్నారు. ఇదిలా ఉండగా.. రెండేళ్ల కిందటే కళ్యాణ్ రామ్ మరో డెబ్యూ డైరెక్టర్ మల్లిడి వశిష్ట్ కథను ఓకే చేసాడు. 2019లో ఓకే చేసిన ఈ సినిమా తాజాగా పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా ఈ సోషియో ఫాంటసీ సినిమాకు సంబంధించి మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. డెబ్యూ డైరెక్టర్ వశిష్ట్ చెప్పిన స్టోరీ లైన్ చాలా ఆసక్తికరంగా ఉందని.. కేవలం సింగిల్ సిట్టింగ్ లోనే ఓకే అయిందని సమాచారం. అయితే ఈ సోషియో ఫాంటసీ టైం ట్రావెల్ నేపథ్యంలో సినిమాకు 'బింబిసార' అనే ఇంటరెస్టింగ్ టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ చూస్తే కళ్యాణ్ రామ్ బింబిసార అనే కింగ్ క్యారెక్టర్లో యుద్ధం నేపథ్యంలో సినిమా రూపొందిస్తున్నట్లుగా అనిపిస్తుంది. అయితే ఈ బింబిసారలో కళ్యాణ్ రామ్ నెవర్ బిఫోర్ లుక్కులో దర్శనమిచ్చాడు. అయితే బింబిసార అనేది టైం ట్రావెలింగ్ జానర్ కాబట్టి ఈ సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన 'ఆదిత్య 369' సినిమాను పోలి ఉండబోతుందని సినీవర్గాలలో టాక్ నడుస్తుంది. అప్పట్లో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో తెరకెక్కి ఆ సినిమా సూపర్ హిట్ అయింది. మరి అలాంటి నేపథ్యంలో ఎంచుకున్నాడు కాబట్టి కళ్యాణ్ రామ్ టీమ్ ఎలాంటి న్యాయం చేస్తారో అని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అసలే హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. మరి ఈ సినిమాతో ఆ నిరీక్షణకు ఫుల్ స్టాప్ పడుతుందేమో చూడాలి. ఈ సినిమాను కళ్యాణ్ రామ్ సొంత బ్యానర్ లో నిర్మిస్తున్నారు.

# పూజా కెరీర్‌లో ప్రేరణ చాలా స్పెషల్



టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్ బాలీవుడ్‌లో కూడా వరుసగా సినిమాలు చేస్తున్న ముద్దుగుమ్మ పూజా హెగ్డే అతి త్వరలోనే పాన్ ఇండియా మూవీ 'రాధే శ్యామ్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రభాస్ తో పూజా హెగ్డే నటించిన మొదటి సినిమా ఇదే. వీరిద్దరి కాంబోలో సినిమా కోసం గత రెండున్నర మూడు ఏళ్లుగా అభిమానులు ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. కరోనా కారణంగా సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూనే ఉంది. గత ఏడాది వస్తుందనుకున్న రాధేశ్యామ్ మళ్లీ వాయిదా పడుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సినిమాలో ప్రభాస్ పాత్ర ఎంత ప్రత్యేకంగా ఉంటుందో అంతే ప్రత్యేకంగా పూజా హెగ్డే పాత్ర ఉంటుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఇప్పటికే పూజా హెగ్డే ఫస్ట్ లుక్ ను రివీల్ చేశారు. ఆమె వింటేజ్ లుక్ అందరి హృదయాలను గెలుచుకుంది. ప్రభాస్ తో ఈమె చేయబోతున్న రొమాన్స్ ఏ రేంజ్ లో ఉంటుందో అనే ఉత్సాహంతో ప్రేక్షకులు ఎదురు చూస్తున్న సమయంలో చిత్ర యూనిట్ సభ్యుల నుండి ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. అదేంటి అంటే ఈ సినిమా లో పూజా హెగ్డే ప్రేరణ పాత్రలో కనిపించబోతుంది. ఇప్పటి వరకు ఆమె నటించిన సినిమాల్లో పాత్రలన్నింటికి కూడా ప్రేరణ చాలా స్పెషల్‌గా కనిపించబోతుంది. ప్రేరణ పాత్రలో ఆమె నటన ప్రభాస్ తో పాటు చిత్ర యూనిట్ సభ్యులందరిని కూడా ఆశ్చర్య పర్చరింది. షూటింగ్ సమయంలో ప్రభాస్ పలు సందర్భాల్లో పూజా హెగ్డే ప్రేరణగా చేసిన నటనకు ఫిదా అయ్యాడు. సినిమాలో ఆమె కనిపించే తీరు మరియు ఆమె నటన సినిమాకు హైలైట్ గా నిలుస్తుందనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు అందాల ప్రదర్శణకు పరిమితం అయిన పూజా హెగ్డే మొదటి సారి ఈ సినిమాలో ప్రాముఖ్యత ఉన్న ప్రేరణ పాత్రలో కనిపించబోతుంది. రాధే శ్యామ్ తర్వాత ఖచ్చితంగా పూజా హెగ్డే కెరీర్ కు మరింతగా హైప్ వచ్చే అవకాశం ఉందంటున్నారు. రాధే శ్యామ్ సినిమా జులై 30న విడుదల చేయాలనుకున్నారు. కాని కరోనా సెకండ్ వేవ్ సినిమాను అనుకున్న సమయంకు విడుదల అవ్వనిచ్చేలా లేదనిపిస్తుంది. షూటింగ్ మరో రెండు వారాలు బ్యాలన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. అది పూర్తి చేసి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను ముగించి సినిమాను విడుదల చేయాల్సి ఉంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989